teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 378 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 22 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో ముగిసిన పది మంది వీసీల పదవీకాలం

**వీసిల స్థానంలో ఇంచార్జి వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు**

**పది మంది సీనియర్ ఐఏఎస్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ**



తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్) తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీల వీసీల పదవీకాలం మంగళవారం ముగియడంతో ప్రభుత్వంలో వివిధ శాఖాధిపతులుగా పనిచేస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారులకు ఇంచార్జి వీసి బాధ్యతలు అప్పగించింది. ఇప్పటికే కొత్త వీసీల కోసం అన్ని వర్సిటీలలో సెర్చ్ కమిటీలు ఏర్పాటయ్యాయి. జాబితాలను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోనుంది. అప్పటివరకు ఇన్‌ఛార్జి వీసీలుగా ఐఏఎస్ అధికారులు

మిగతా 2 లో

# బార్ బాదుడు.. సౌకర్యాలు సౌరెడు

## అఖిల బార్ అండ్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

- అపరిశుభ్రత, నాన్ లేబుల్ ఫుడ్ ప్యాకెట్స్ గుర్తించిన అధికారులు
- పేరుకే రెస్టారెంట్ బోర్డు.. ఫుడ్ అంతా బయటినుండే సప్లై..
- ల్యాబ్ టెస్ట్ కు 4 నాకౌట్ బీర్ల సీజ్
- ఆహార నాణ్యత లోపాలకు.. కల్తీ సమస్యలకు బాధ్యులు..?
- నో మెనూ కార్డ్, నో ప్రైస్ లిస్ట్.. సర్వీస్ ఛార్జ్ ఫుల్

ఈ రోజుల్లో ఆహార పదార్థాలలో నాణ్యతను, వ్యాపార ధర్మాన్ని విస్మరించి వ్యాపార పోటీ ప్రపంచంలో అధిక లాభాల అత్యాశతో ఆహార పదార్థాలకు వివిధ రంగులను, కెమికల్స్ లను కలుపుతూ జనాలను అధిక రుచి మరియు ఆకర్షనీయంగా ఆకట్టుకునేలా తయారీదారులు మరియు విక్రయదారులు వారి ప్రాణాలతో ఆడుకుంటూ అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ పక్కన చాలా వరకు బార్లు కూడా జమ చేరాయి. బార్లు మరియు రెస్టారెంట్లలో ఆహారం మరియు బీరు కల్తీ అనేది ఒక ముఖ్యమైన సమస్య, గా చెప్పవచ్చు. బార్లలో వాస్తవానికి వైన్స్ లలో లభ్యం అయ్యే ధరల కంటే కాస్త అధిక మొత్తం ధరను సర్వీసు ఛార్జి కింద వసూలు చేస్తుంటారు. బార్లలో పొందేటువంటి సేవల దృశ్యా MRPలో కొంత శాతం మేరకు సేవా రుసుము లేదా పన్నును చెల్లించవలసి ఉంటుంది. ఐతే చాలా వరకు బార్లలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా మందు బాబుల నుండి ముక్కు పిండి సర్వీస్ టాక్స్ అంటూ MRP కి అధిక మొత్తం వాసులు చేయడం విడ్డురాన్ని కలిగించడమే కాక సంబంధిత అధికారుల పర్యవేక్షణ తీరును, నిబద్ధతను, నిర్లక్ష్యానికి అద్దం పట్టేలా సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి అనుగుణంగానే వరంగల్ లో ఓ బార్ అండ్ రెస్టారెంట్ లో ఓ ఘటన చోటు చేసుకుంది. దానిని పరిశీలిస్తే..







వరంగల్, మే 21 (తీన్మార్ న్యూస్): బార్ అండ్ రెస్టారెంట్ లో నీటిగా.. శుభ్రంగా.. ప్రశాంతంగా.. హైజెనిగ్ గా.. ఉంటుందని, క్వాలిటీ ఫుడ్ దొరుకుతుందని చాలా మంది కాస్త ధర ఎక్కువైనా మందుబాబులు బార్ అండ్ రెస్టారెంట్ల వైపే మొగ్గుచూపుతారు. ఈ క్వాలిటీ మైంటెనెన్సుపై చెల్లింపునే లేదా అధికంగా చెల్లించు విధానాన్నే అందరూ సర్వీస్ టాక్స్ అంటూ ఉంటారు. కానీ చాలా చోట్లలో బార్ అండ్ రెస్టారెంట్ లలో కనీస సౌకర్యాలు కూడా లేకుండా కేవలం బార్ అండ్ రెస్టారెంట్ పేర్లతో నడుపుతూ.. అధిక మొత్తం వసూలు చేస్తూ.. లాభాలే ధ్యేయంగా కొనసాగుతున్నాయి. దీనికి అనుగుణంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ అతి సమీపంలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ లో వింత ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనను పరిశీలిస్తే వరంగల్ రైల్వే

మిగతా 2 లో



రిక్రూట్మెంట్ బిఆర్ఎస్ హయాంలో..

## ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వానికా

**నర్సింగ్ ఆఫీసర్లకు 4 నెలలుగా జీతాలే అందడంలేదు**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**

.. వివరాలు 2లో



## పారిశ్రామిక అభివృద్ధికి ఆరు పాలసీలు

**నూతన విధానాలపై రేవంత్ రెడ్డి పలు సూచనలు**

**పాలసీల అధ్యయనానికి అధికారులతో సీఎం సమీక్ష**

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో

మిగతా 2 లో



## ఆలయ భూముల ఆక్రమణకు చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్

**భూములకు జియో ట్యాగింగ్ యోచనలో ఉన్నట్లు మంత్రి సురేఖ వెల్లడి**

.. వివరాలు 2లో

## తెలంగాణ రాష్ట్ర గీతంపై కసరత్తు పూర్తి

**జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులతో కొత్త గీతం**

**జూన్ 2న సోనియాతో గీతాన్ని విడుదల చేయనున్న ప్రభుత్వం**



.. వివరాలు 2లో

# పోయిన ఫోన్ల రికవరీలో తెలంగాణ పోలీసుల పనితనం భేష్

**ఫిర్యాదు వస్తే చాలు పట్టువదలని విక్రమార్కులవుంటున్నారు**

**2023 ఏప్రిల్ 19 నుంచి నేటికీ 30049 ఫోన్ల రికవరీ**

**ఫోన్ రికవరీలో దేశంలో తెలంగాణది రెండో స్థానం**

తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ పోయిందని ఫిర్యాదులు వస్తే మన పోలీసులు రికవరీపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. చోరీకి గురైన, మిస్సైయిన సెల్ ఫోన్ రికవరీలో దేశంలో రెండో స్థానంలో నిలిచింది. ఏడాదిలో 30 వేల ఫోన్లు రికవరీ చేసి కర్ణాటక తర్వాతి స్థానంలో నిలిచింది.





హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): CEIR పోర్టల్ తో పాటు లోకల్ ట్రాకింగ్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ చేసినట్లుగా పోలీసులు ప్రకటించారు. దేశంలో ఫోన్ రికవరీలో తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ప్రకటించారు. 2023 ఏప్రిల్ 19 నుంచి ఇప్పటి వరకు 30049 ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 4869, సైబరాబాద్ పరిధిలో 3078, రాచకొండ

మిగతా 2 లో



## ఏసీపీ ఇంట్లో ఏసీబీ సోదాలు

**ఇల్లు, ఆఫీసు కేబిన్ సహా 10 చోట్ల తనిఖీలు**

**డాక్యుమెంట్లను సీజ్ చేసిన ఏసీబీ అధికారులు**

సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు, ఆయన కూతురు ఇంట్లో ఏసీబీ నిర్వహిస్తున్న సోదాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది. ఉమామహేశ్వరరావు ఇంట్లో సోదాలు నిర్వహిస్తుండగా ఎస్పీ గోనె సందీప్ రావుకు చెందిన డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. ఈ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు.

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): సందీప్ రావు డీసీపీగా పని చేస్తున్నారు. ఆయన ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రీ లాంచ్ పేరుతో వందల కోట్లు మోసం చేసిన సాహితి ఇన్ ఫ్రా రియల్ ఎస్టేట్ మోసం కేసును ఏసీపీ ఉమామహేశ్వరరావు విచారణ చేస్తున్నాయి. అయితే కేసులో పెద్దగా పురోగతి లేకపోవడంతో ఉమామహేశ్వరరావుపై అనేక ఆరోపణలు ఉండటంతో ఏసీబీ అధికారులు

మిగతా 2 లో

## రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమైన జూనియర్ డాక్టర్లు

**స్టైఫండ్ సకాలంలో రావడం లేదని జూడాల ఆందోళన**

**డిఎంఇ డా. వాణికి సమ్మె నోటీసు అందజేత**



తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా నేటినుండి నుంచి జూనియర్ డాక్టర్లు సమ్మెకు సిద్ధమయ్యారు. స్టైఫండ్ సకాలంలో రావడం లేదని జూడాలు ఆందోళనలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సోమవారం జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ డిఎంఇ డాక్టర్ వాణికి సమ్మె నోటీసు అందజేశారు. హౌస్‌సర్జన్లు, పీజీలు, సీనియర్ రెసిడెంట్లకు మార్చి, ఏప్రిల్

మిగతా 2 లో



## బీఆర్ఎస్ పాపాల వల్లే బీజేపీ గ్రాఫ్‌పెరుగుతోంది

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శలు**

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ చేసిన పాపాల వల్లే బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయా ల్సింది గులాబీపార్టీపై కాదని, బీజేపీపై చేయాలని సూచించారు. లేకుంటే కాషాయపార్టీ కాంగ్రెస్‌ను మింగేసే ప్రమాదముందన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ

మిగతా 2 లో

## ఎన్నికల కోడ్ ముగిసాక ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తాం

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేస్తామన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. లిక్కర్ సరఫరాలో బ్లాక్ మార్కెటింగ్ ను పటిష్టంగా నివారిస్తున్నామని చెప్పారు. మద్యం కొరత ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం తప్ప ప్రజలకు కాదన్నారు. దొంగే దొంగ అన్నట్లుగా BRS నేతల తీరు ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం అనేక శాఖల్లో బిల్లులను పెండింగ్ లో పెట్టిందని ఆరోపించారు తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లు తీసుకొస్తామనేది అబద్ధమని చెప్పారు. కొత్త బ్రాండ్ల పై అసలు పరిశీలనే జరగలేదన్నారు. గత ప్రభుత్వం చాలా బిల్లులను పెండింగ్ లోపెట్టిందని చెప్పారు. రైతు భరోసాకు రూ. 6 వేల కోట్లకు పైగా తమ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని చెప్పారు. టానిక్‌లకు గత ప్రభుత్వం ఇచ్చిన పన్ను మినహాయింపులను రద్దు చేశామని చెప్పారు.





## వీసీ దిష్టిబొమ్మతో శవయాత్ర చేస్తూ కేయు విద్యార్థుల నిరసన

**అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**

**తాటికొండ అవినీతి అనకొండ అంటూ ఫ్లెక్సీలతో ప్రదర్శనలు**

# తెలంగాణ రాష్ట్ర గీతంపై కసరత్తు పూర్తి

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గీతంపై ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. జూన్ 2వ తేదీన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతో ఈ గీతాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులు చేశారు. ఒకటిన్నర నిమిషం నిడివిలో ఈ గీతం సిద్ధం అవుతోంది. సినీ సంగీత దర్శకుడు కీరవాణితో ఈ పాటను రేవంత్ ప్రభుత్వం కంపోజింగ్ చేయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న ఇంతవరకు రాష్ట్రం గీతం లేకుండేది. గతంలో జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది.

**రాష్ట్ర గీతంలో మార్పులు**

తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతాన్ని అమోదిస్తూ కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఈ గీతాన్ని రచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇందులో భాగంగానే ఆ గీతం రాసిన అందెశ్రీకి కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా అందెశ్రీ ఈ గీతంలో మార్పులు చేసి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అమోదముద్ర వేసింది. ఆ గీతాన్ని సినీ సంగీత దర్శకుడు కీరవాణితో కంపోజింగ్ చేశారు. జూన్2న రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది.

**సీఎం రేవంత్ కితాబు**

ఈ కార్యక్రమానికి సోనియా గాంధీని చీఫ్ గెస్ట్‌గా పిలవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నిన్న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోనియాగాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. మంగళవారం రోజున అందెశ్రీ, కీరవాణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ గీతాన్ని వినిపించారు. ఈ గీతం చాలాబాగుందని రేవంత్ కితాబిచ్చారు. అయిదారు చరణాలతో పూర్తి గీతం ఉంటుంది. ఇందులో ఉన్నటువంటి రెండు చరణాలను మాత్రమే రాష్ట్రం గీతంగా ప్రకటించారు. ఈ రెండు చరణాల్లో తెలంగాణ అవిర్భావం ఎలా జరిగింది, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుకొచ్చేలా రాష్ట్ర గీతం ఉండనున్నది. జూన్2న రాష్ట్ర ప్రజలకు అంకితం చేయనున్నారు. ఆ తర్వాత రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమావేశాల సమయాల్లో తెలంగాణ గీతాన్ని ఆలపించే అవకాశం ఉంది.

# రిక్రూట్మెంట్ బిఆర్ఎస్ హయాంలో.. ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వానికా

తెలంగాణ బ్యూరో, మే 21 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7000 మంది నర్సింగ్ ఆఫీసర్ల రిక్రూట్మెంట్ ఘనతను కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుందని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు మండిపడ్డారు. నర్సింగ్ ఆఫీసర్లకు 4 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మంగళవారం ఆయన తన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. మా హయాంలోని రిక్రూట్‌మెంట్‌ను మీ ఖాతాలో వేసుకున్నారు. అట్టహాసంగా నియామక పత్రాలు ఇచ్చి జీతభత్యాలను పట్టించుకోలేదు. జీతాలు అందక 4వేల మంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇస్తామని గొప్పలు చెబుతున్న నేతలు వాస్తవాలు గుర్తించాలి. వెంటనే జీతాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలని చురకలంటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణం చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు.

# ఆలయ భూముల ఆక్రమణకు చర్యలకు సిద్ధమవుతున్న సర్కార్

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): రేవంత్ సర్కార్ ఆలయ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలకు సిద్ధమవుతోంది తెలంగాణ రాష్ట్ర సర్కార్. ఆలయాల భూములకు జియో ట్యాగింగ్ యోచనలో ఉన్నట్లు మంత్రి కొండా సురేఖ అన్నారు. హైదరాబాద్ బొగ్గుల కుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఆధునిక పద్ధతిలో భూ రికార్డులను మొదలుపెట్టి దేవాదాయ భూములకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసే విచారణలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం అందుతోంది. జియో ట్యాగింగ్, ఫెన్సింగ్, ధరణి భూమి రికార్డుల్లో నమోదు చేయనుంది రేవంత్ ప్రభుత్వం. ఆక్రమణకు గురైన భూముల లెక్కలు తీసి తదుపరి చర్యల ప్రణాళికలతో ముందుకు పోనున్న ప్రభుత్వం ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. ఆన్లైన్ డొనేషన్లు, సేవా కార్యక్రమాలు, టికెట్లు పొందేందుకు ప్రత్యేక పోర్టల్ పై చర్చ చేస్తోంది.

# పోయిన ఫోన్ల రికవరీలో తెలంగాణ పోలీసుల పనితనం భేష్



## మొదటి పేజీ తరువాయి

పరిధిలో 3042 ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. సెల్ ఫోన్ చోరికి గురైనప్పుడు లేదా కనిపించకుండా పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే ఫోన్ల ట్రాకింగ్ సులభం అవుతుందని మహేశ్ భగవత్ వివరించారు. దేశంలో ఫోన్ రికవరీలో తెలంగాణ రెండో స్థానంలో నిలిచిందని రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్ భగవత్ ప్రకటించారు. 2023 ఏప్రిల్ 19 నుంచి ఇప్పటి వరకు 30049 ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 4869, సైబరాబాద్ పరిధిలో 3078, రాచకొండ పరిధిలో 3042 ఫోన్లను రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. సెల్ ఫోన్ చోరికి గురైనప్పుడు లేదా కనిపించకుండా పోయిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే ఫోన్ల ట్రాకింగ్ సులభం అవుతుందని మహేశ్ భగవత్ వివరించారు. గతంలోలా ఫోన్లు చోరీ చేస్తే.. ట్రాక్ చేయడానికి కూడా రాకండా దొంగలు ప్రత్యేక సాఫ్ట్ వేర్లను ఉపయోగిస్తున్నారు. అందుకే ప్రత్యేకంగా %జజు×=% పోర్టల్ న అందుబాటులోకి తెచ్చారు. చరవాణి పోయిన వ్యక్తి మొదట తన సిమ్ కార్డును బ్లాక్ చేయించి.. తిరిగి అదే నంబర్తో కొత్త సిమ్ కార్డును పొందాలి. చరవాణికి సంబంధించిన ఐఎమ్ఈఐ నెంబర్ను నమోదు చేయాలి. మొబైల్ను బ్లాక్ చేసే సందర్భంలో సిమ్ కార్డుకు వచ్చే ఓటీపీని నమోదు చేయాలి. కొనుగోలు చేసినప్పుడు ఇచ్చే ఇన్వాయిస్ కాపీని వెబ్ సైట్లో నమోదు చేయాలి. అంతేకాకుండా చిరునామాకు సంబంధించిన గుర్తింపు కార్డుతో పాటు.. ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుందనే వివరాలు పేర్కొనాలి. అంతగా అవగాహన లేకపోతే పోలీసులే పీఎస్‌లో నమోదు చేస్తారు. ఒకసారి నమోదు చేస్తే తిరిగి దాన్ని మళ్లీ నమోదు చేసే అవకాశం ఉండదు.చరవాణి ఐఎమ్ఈఐ నెంబర్లను దేశంలోని అన్ని టెలికాం ఆపరేటర్లకు పంపిస్తారు. ఇక సెల్ఫోన్ను దేశంలో వినియోగించే అవకాశమే ఉండదు. రాష్ట్రంలోని అన్ని పోలీస్టేషన్లలో ఈ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తున్నారు. సీఈఐఆర్ వెబ్సైట్ను టీఎస్ పోలీస్ సిటిజన్ పోర్టల్కు సైతం అనుసంధానించారు. చోరీకి గురైన సెల్ఫోన్ గురించి ఏదైనా సమాచారం ఉంటే వెంటనే ఫిర్యాదుదారుడికి సందేశం వచ్చేలా సీఈఐఆర్ వెబ్సైట్ ను తీర్చిదిద్దారు.

# బార్ బాదుడు.. సౌకర్యాలు సౌరెడు

## మొదటి పేజీ తరువాయి

అందర్ బ్రిడ్జి (మామూనూరు రోడ్) కి అతి సమీపంలోని అఖిల బార్ అండ్ రెస్టారెంట్ లో (బార్ అండ్ రెస్టారెంట్ పేరుతో) అమ్మకాలైతే ఉన్నాయి, కానీ చట్టపరిధిలో కాదనే సదేహాలు లేవనేత్తుతున్నాయి అక్కడి పరిస్థితులు. ఈ బార్ అండ్ రెస్టారెంట్ లో అన్ని బార్లలాగే %వీ్రా% రెట్లకు సేవా పన్ను పేరుతో అధిక మొత్తం జోడించి వసూల్ చేస్తారు. కానీ కనీస సౌకర్యాలు కరువయ్యాయి. సౌకర్యాలు కల్పించకపోయినా బార్ అండ్ రెస్టారెంట్ అనే పేరు ఉందిగా.. ఇది చాలదా అధికంగా వసూల్ చేయడానికి అనే చందాన యాజమాన్యం ఉన్నట్టున్నారని అక్కడి స్థితిగతులు చెప్పకనే చెపుతున్నాయి. ఇక్కడ ఇంకో ఆసక్తికరమైన విషయం చోటుచేసుకుంది. వాస్తవానికి ఏ బార్ అండ్ రెస్టారెంట్ లోనైనా బయటి ఫుడ్ ని అనుమతించరు. కారణం నాణ్యతా లోపం కావచ్చు.. లేదా అట్టి పదార్థాల ద్వారా ఎదురయ్యే సమస్యలకు వారు బాధ్యత వహించడంలో ఎదురయ్యే సమస్యలు కావచ్చు.





ఐతే దీనికి భిన్నంగా ఈ బార్ అండ్ రెస్టారెంట్ కి మాత్రం రెస్టారెంట్ అని పేరు.. లైసెన్సు ఉన్నా ఇక్కడ మాత్రం కిచెన్ ఉండదు.. వండరు. ఇది వండరే మరీ. ఇక్కడ మద్యపానం సేవించే మందుబాబులకు మంచింగ్ కావాలంటే ఎలా అనే అనుమానం రాకనైతే మానదు.. మంచింగ్ కావాలంటే పక్కనే వేరే బయటి ఆహార పదార్థాల విక్రయ కేంద్రం నుండి బార్ అండ్ రెస్టారెంట్ సిబ్బంది ద్వారా తెప్పించి సర్వ్ చేస్తారు. మరి అట్టి ఆహార పదార్థాల నాణ్యతలో కానీ.. అట్టి పదార్థాల ద్వారా ఎదురయ్యే సమస్యలకు ఎవరు బాధ్యులనేది గమనించాల్సిన విషయమే.

**అఖిల బార్ అండ్ రెస్టారెంట్ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు**

ఈ అఖిల బార్ అండ్ రెస్టారెంట్ లో కనీస సౌకర్యాల లోపం ఉన్నా.. వారి సిబ్బంది ద్వారా కస్టమర్ సేవలు పొందకున్నా కూడా, మెనూ కార్డ్ కానీ, ధరల పట్టిక కానీ చూపించకుండా, ప్రదర్శించకుండా మద్యపానం పై అధిక మొత్తం బార్ అనే పేరుతో వసూల్ చేయడం జరిగిందని అలాగే ఫుడ్ కి సంబంధించి అడల్టరేషన్ సందేహాలతో రెడ్డి శేఖర్ అను వినియోగదారుడు, కొనుగోలుదారుడు కొన్ని ఆధారాలతో కన్స్యూమర్ ఫోరమ్ లో ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదును ఫోరమ్ ఫుడ్ సేఫ్టీ విభాగానికి సూచించాగా దానిపై మంగళవారం ఫుడ్ సేఫ్టీ విభాగం నుండి ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి మరియు వారి సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగింది. తనిఖీల్లో భాగంగా బార్ అండ్ రెస్టారెంట్ లోని పరిస్థితులను, ఫుడ్ కి సంబందించిన ప్రాసెస్ లను గమనించి కొన్ని ఫైన్డ్ఇంగ్స్ చేయడం జరిగింది. అలాగే నాక్కౌట్ స్ట్రాగ్ బీర్లను ల్యాబ్ టెస్ట్ కి పంపించుటకు సీజ్ చేయడం జరిగింది.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల ఫైన్డింగ్స్**

1. పరిసరాల అపరిశుభ్రత
2. పరిసరాలలో దుర్వాసన
3. నాన్ ఐడెంటిఫెయిడ్ లేదా నాన్ లేబుల్ ప్యాకెజెస్ (ఫుడ్)
4. శీతల ఎలక్ట్రానిక్ పరికరం అపరిశుభ్రత
5. బయటి ఆహార విక్రయ కేంద్రాల నుండి వారి కస్టమర్లకు అందజేయు ఆహార పదార్థాల ప్రక్రియ, ఆహారం. (రెస్టారెంట్ సిబ్బంది వాంగ్మూలం).
6. నాకౌట్ (స్ట్రాంగ్ బీర్ల (4) సీజ్ (ల్యాబ్ టెస్ట్ నిమిత్తం).

ఇలాంటి సంఘటనలు, పరిస్థితులు సంబంధిత శాఖపరమైన, అధికారుల పర్యవేక్షణ, తనిఖీలు లేకపోవడం వల్లనే విచ్చలవిడిగా యాజమాన్యాలు వ్యవహారిస్తున్నాయంటూ, సౌకర్యాలు కల్పించకుండా బార్ అనే పేరుతో ఎక్కువ మొత్తం వసూల్ చేయడం అన్యాయం అంటూ మందుబాబులు అధికారులపై, బార్ల యాజమాన్యలపై నిప్పులు చేరుగుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని బార్ అండ్ రెస్టారెంట్ లలో కనీస సౌకర్యాల అమలుకు, అందుబాటుకు చర్యలు తీసుకువాలని మందుబాబులు డిమాండ్ చేస్తున్నారు.

# వీసీ దిష్టిబొమ్మతో శవయాత్ర చేస్తూ కేయు విద్యార్థుల నిరసన

హన్మకొండ కేయు, మే 21 (తీన్మార్ న్యూస్): మూడేండ్ల పాలనలో కాకతీయ యూనివర్సిటీని వీసీ తాటికొండ రమేశ్ సర్వనాశనం చేశారని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. మంగళవారంతో వీసీ రమేష్ పదవీ కాలం ముగియడంతో కాకతీయ యూనివర్సిటీలో వీసీ రమేశ్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు. తాటికొండ అవినీతి అనకొండ అంటూ ఫ్లెక్సీలను ప్రదర్శించారు. డప్పు సప్పుడు, చెప్పులతో నిరసన వ్యక్తం చేశారు. కేయూ లైబ్రరీ నుంచి అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వద్ద వీసీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడేండ్ల పాలనలో వర్సిటీని సర్వనాశనం చేశారని వీసీపై ఫైర్ అయ్యారు. నేటితో పీడ విరగడైందంటూ నినాదాలు చేశారు.







# సన్నం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామంటే సరికాదు

## అన్నింటికి ఇవ్వాలందేనంటూ హరీష్ రావు వాఖ్యలు

హైదరాబాద్, మే 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బోనస్ అంశం తీవ్ర దుమారం రేపుతోంది. సన్నం వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడంతో తేనె తుట్టెను కదిలించినట్టు అయ్యింది. ఇదే అంశంపై విపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మేనిఫెస్టోలో వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని హరీశ్ రావు గుర్తుచేశారు. ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే ఇస్తాననడం సరికాదని గుర్తుచేశారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండుతుంది. అన్నింటికి బోనస్ ఇవ్వాలంటే రూ.6 వేల కోట్ల భారం పడుతుంది. అందుకోసం సన్నం వడ్ల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని హరీశ్ రావు విమర్శించారు. ఇలా చేస్తే రూ.400 కోట్ల మాత్రమే ఖర్చవుతుందని వివరించారు. యాసంగిలో రైతులు సన్నం వడ్లు పండించరని హరీశ్ రావు గుర్తుచేశారు. పండించని వడ్లకు బోనస్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బోనస్ ఇవ్వకుండా ఉండేందుకు ప్రభుత్వం కొత్త కుట్రకు తెరతీసిందని విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు ప్రభుత్వం రూ.2500 ఇవ్వాల్సి ఉందన్నారు. వానాకాలానికి సంబంధించి ఎకరానికి 15 వేల రైతు భరోసాతోపాటు యాసంగి బకాయిలు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని హరీశ్ రావు డిమాండ్ చేశారు. దొడ్డు వడ్లు కొంటారా? కొనరా? కొంటె ఎప్పటి నుంచి కొంటారో చెప్పాలని సూటిగా అడిగారు. దొడ్డు వడ్లకు బోనస్ ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టమని తేల్చి చెప్పారు. ఇతర పంటల కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వం వడ్లు కొనకపోవడం వల్ల రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



# ఏసీపీ ఇంట్లో ఏసీబీ సోదాలు

## మొదటి పేజీ తరువాయి

రెయిడ్ చేశారు. అశోక్నగర్లోని ఆయన ఇల్లు, ఆఫీసు కేబిన్ సహా 10 చోట్ల తనిఖీలు చేస్తున్నారు. విశాఖలోని ఆయన బంధువుల ఇళ్లలోనూ ఈ దాడులు చేశారు. ఏసీపీ సన్నిహితులు, బంధువులు ఇళ్లలోనూ దాడులు చేస్తోంది ఏసీబీ. గతంలో ఆయన ఇబ్రహీంపట్నం ఏసీపీగా పనిచేశారు. డబుల్ మర్డర్ నిందితుడు మట్టారెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నాడని ఉమామహేశ్వరరావుపై అభియోగాలు ఉన్నాయి. ఉమామహేశ్వరరావు ఇంట్లో ఇంకా ఏమేమి దొరికాయన్నదానిపై ఏసీబీ అధికారులు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇంకా సోదాలు సాగుతున్నాయి. ఆయన దర్యాప్తు చేసిన కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఉద్దేశపూర్వకంగా నిందితుల్ని వదిలి పెట్టడం వంటివి చేశారన్న ఆరోపణలు బలంగా ఉండటంతో వాటన్నింటినీ వెలికి తీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆయనతో పాటు ఆయన బంధువుల ఇళ్లల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున నగదు దొరికిందని ప్రచారం జరుగుతోంది. కనీసం రూ. యాభై లక్షల రూపాయల నగదుతో పాటు పెద్ద ఎత్తున ఆస్తుల డాక్యుమెంట్లు కూడా సీజ్ చేసినట్లుగా తెలుస్తోంది. సందీప్ రావు విషయంలోనూ ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది. ఆయన ఆస్తి పత్రాలు ఉమామహేశ్వరరావు దగ్గర ఎందుకు ఉన్నాయో విచారణ జరిపే అవకాశం ఉంది. సందీప్ రావుపైన కూడా డిపార్టుమెంట్ లో అనేక ఆరోపణలు ఉండటంతో ఆయనపైనా దాడులు నిర్వహించి సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏసీబీ యాక్టివ్ గా పని చేస్తోంది. హెచ్ఎండీఏ అధికారిగా పని చేసిన బాలకృష్ణను పట్టుకోవడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రియల్ ఎస్టేట్ మాఫియా గురించి అనేక వివరాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు ఏసీపీని అరెస్టు చేయడం.. ఆయన కూడా రియల్ ఎస్టేట్ మోసానికి చెందిన కేసును విచారణ జరుపుతూండటంతో కీలక విషయాలు వెలుగులోకి వస్తాయన్న ప్రచారం జరుగుతోంది.

# పారిశ్రామిక అభివృద్ధికి ఆరు పాలసీలు

## మొదటి పేజీ తరువాయి

పారిశ్రామిక అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్ టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని సీఎంకు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు.

# రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమైన జూనియర్ డాక్టర్లు

## మొదటి పేజీ తరువాయి

నెలల స్టైఫండ్ పెండింగ్ ఉన్నదని, ప్రతి నెలా 20-30 రోజులు ఆలస్యంగా చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికశాఖ నుంచి రెండుమూడు రోజుల్లోనే స్టైఫండ్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు ప్రతినెల రూ.1.25 లక్షల గౌరవ వేతనం చెల్లిస్తామని ప్రభుత్వం గతంలో ఒప్పుకున్నదని, దీనిని అమలుచేయాలని కోరారు. ఏపీ మెడికల్ కాలేజీల్లో తెలంగాణ విద్యార్థులకు 15 శాతం రిజర్వేషన్ సాధించాలని, ప్రభుత్వ దవాఖానల్లో భద్రతకు భరోసా ఇవ్వాలని, హాస్టళ్లను మెరుగుపరుచాలని, ఉస్మానియా దవాఖానకు కొత్త భవనం నిర్మించాలని, ప్రభుత్వ దవాఖానల్లో వసతులు పెంచాలని నోటీసులో పేర్కొన్నారు. జూడా అధ్యక్షుడు హర్షసాయి మాట్లాడుతూ ప్రతినెల 15 వరకు స్టైఫండ్ అందజేస్తామని ఇటీవల వైద్యారోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు నెరవేరలేదని చెప్పారు. ఏపీలో జీవో 36 ద్వారా రెండు మూడు రోజుల్లోనే స్టైఫండ్ నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలోనూ ఇదే తరహాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని టీచింగ్ దవాఖానల్లో విధులను బహిష్కరించనున్నట్టు వెల్లడించారు. నిరసనల్లో పీజీలు, ఇంటర్న్ స్టూడెంట్లు పాల్గొంటారని చెప్పారు.

# బీఆర్ఎస్ పాపాల వల్లే బీజేపీ గ్రాఫ్‌పెరుగుతోంది

## మొదటి పేజీ తరువాయి

నీచ రాజకీయాలు చేస్తోంది. ప్రశ్నిస్తే జైల్లో పెడుతోంది. బీజేపీపై పోరాటం విషయంలో కాంగ్రెస్‌తమిళనాడు సీఎం స్టాలిన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి. ప్రభుత్వం సన్న వడ్లకే బోనస్ ఇస్తామనడం సరైంది కాదు. ఎమ్మెల్సీ బై ఎలక్షన్‌లో సీపీఐ మద్దతు కాంగ్రెస్ అభ్యర్థికే ఉంటుంది అని నారాయణ స్పష్టం చేశారు. బెంగళూరులో రేవ్ పార్టీపై రకరకాల కథనాలు వస్తున్నాయని, అసలు ఆ రేవ్ పార్టీకి డ్రగ్స్ ఎలా వచ్చాయో కనుక్కోవాలన్నారు. రేవ్ పార్టీకి సంబంధం లేని వాళ్లను బజారుకీడ్చటం సరైంది కాదని అన్నారు.

# రాష్ట్రంలో ముగిసిన పది మంది వీసీల పదవీకాలం

## మొదటి పేజీ తరువాయి

బాధ్యతల్లో కొనసాగనున్నారని ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు ఇన్‌ఛార్జి వీసీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంచార్జ్ వీసీలుగా సీనియర్ ఐఏఎస్ అధికారుల పేర్లను ప్రభుత్వం వెల్లడించింది.

ఇన్‌ఛార్జ్ వీసీల జాబితా

1. ఉస్మానియా యూనివర్సిటీ – దాన కిషోర్
2. జేఎన్టీయూ – బుర్ర వెంకటేశం
3. కాకతీయ – కరుణ వాకాటి
4. అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ – రిజ్వీ
5. తెలంగాణ వర్సిటీ – సందీప్ సుల్తానియా
6. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ – శైలజ రామయ్యర్
7. మహాత్మా గాంధీ యూనివర్సిటీ – నవీన్ మిట్టల్
8. శాతవాహన యూనివర్సిటీ – సురేంద్ర మోహన్
9. జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ – జయేష్ రంజన్
10. పాలమూరు యూనివర్సిటీ – నదీం అహ్మద్.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ప్రీమియర్ లీగ్... మించి పొలిటికల్ లీగ్

ఎవరు గెలుస్తారు అనే చర్చ ప్రారంభమై.. పందెం అంటే పందెమా అనే దాకా ఇద్దరు మిత్రుల మధ్య చర్చలు సాగుతున్నాయి. అక్కడా ఇక్కడా అనే తేడా లేదు. ఎక్కడైనా ఇంతే. మామూలుగా ఐపీఎల్ సీజన్‌లో క్రికెట్ మ్యాచ్‌లపై బెట్టింగులు జరుగుతూ ఉంటాయి. అంతకు ముందు ఓ లాడ్జిలో రూమ్ తీసుకుని బెట్టింగులు నిర్వహిస్తారు. ఇప్పుడు అంతా ఆన్ లైన్ అయిపోయింది. ప్రత్యేకంగా యాప్ లు కూడా తయారు చేసుకున్నారు. ప్రతీ దానికి బెట్టింగ్‌కు అర్హమే. ఇక ఎన్నికలను ఎలా వదులుకుంటారు. ఆంధ్రప్రదేశ్ పోలింగ్ ముగిశాక దిశ మార్చుకొని బెట్టింగ్ ఫీవర్‌లోకి జారుకుంది. పోలింగ్‌కు ఎంతో ముందు నుంచే పందేల జోరు మొదలయ్యాయి. ఓటింగ్ ముగిశాక తారా స్థాయికి చేరాయి. పోలింగ్‌కు ఓట్ల లెక్కింపునకు మూడు వారాల సమయం ఉండటంతో ...చర్చలతో ప్రారంభమయి బెట్టింగులతో ముగుస్తున్నాయి. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఎక్కడో ఉండేవి. రాను రాను పందేలు కూడా యాప్‌ల స్థాయికి చేరుకున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడై కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతో పాటు పెద్ద ఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగ్‌లూ సాగుతున్నాయి. ఈ పందేలు కూడా వివిధ కేటగిరీల్లో జరుగుతున్నాయి. వ్యవస్థీకృతంగా జరిగే బెట్టింగులే కాదు.. ఇద్దరి మధ్య లేదా. ఓ కార్యాలయంలో పని చేసే వారి మధ్య.. మిత్రుల మధ్య ఇలా పందెలు జరుగుతున్నాయి. సాధారణంగా ఎన్నికల పందేలంటే? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది, ఏ పార్టీకి ఎన్ని సీట్లొస్తాయి అనే బెట్టింగ్‌లు గతంలో ఉండేవి. ఇప్పుడు అలా కాదు. ఫలాన పార్టీకి ఇన్ని సీట్లకు తగ్గవు అనే దాంతో మొదలుకొని నియోజకవర్గాలపైనా, మెజార్టీపైనా.. ఇలా అనేక అంశాలపై బెట్టింగ్‌లు తెరమీదికొచ్చాయి. పులివెందులలో జగన్ మెజారిటీపైనా, కుప్పంలో చంద్రబాబు మెజారిటీపైన, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు, మెజార్టీపైన, కడప లోక్‌సభలో వైఎస్ షర్మిల గెలుపుపైన, రాజమండ్రిలో పురందేశ్వరి గెలుపు పైన? ఇలా అనేకానేక రకాల బెట్టింగ్‌లు పురుడు పోసు కుంటున్నాయి. అలాగే టిడిపి కూటమికి ఎంఎల్ఎ సీట్లెన్ని, ఎంపి సీట్లెన్ని, టిడిపికి ఎన్ని ఎంఎల్ఎ, ఎంపి సీట్లొస్తాయి, కూటమిలోని బిజెపికి, జనసేనకు ఎన్ని ఎంఎల్ఎ, ఎంపి సీట్లొస్తాయి, వైసిపికి ఎన్ని సీట్లొస్తాయి, అధికారం నిలబెట్టుకుంటుందా లేదా? ఇలా పందేలు కాస్తున్నారు. ఆంధ్ర ఎన్నికల ఫలితాలపై రూ.20 వేల కోట్ల వరకు బెట్టింగ్‌లకు అవకాశం ఉందని ఈ రంగంలో ఆరితేరిన బెట్టింగ్ రాయుళ్ల అంచనా. అంతకంటే ఎక్కువ మొత్తంలో బెట్టింగ్‌లు జరిగినా ఆశ్చర్యపడాల్సింది లేదంటున్నారు. పందేలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాదు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, వంటి రాష్ట్రాలతో పాటు, విదేశాల్లో స్థిరపడ్డ ఎన్‌ఆర్‌ఐలు కూడా ఎపి ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌ల్లో విరివిగా పాల్గొంటున్నారు. ఐపిఎల్, వరల్డ్‌కప్, రేస్ కోర్స్ మాదిరిగా ఎలక్షన్ బెట్టింగ్‌లు సాగుతున్నాయి. జూదాన్ని మించిపోయింది. వీటిలోనూ మ్యాచ్ ఫిక్సింగ్‌లు జరుగుతున్నాయన్న ఆరోపణలొస్తున్నాయి. వీరిని కొన్ని రాజకీయపార్టీల నేతలు వ్యూహాత్మకంగా రంగంలోకి దించుతున్నారన్న విమర్శలూ ఉన్నాయి. బెట్టింగ్‌ల్లో నగదుతో పాటు ఆన్‌లైన్ పేమెంట్స్‌నూ ఉపయోగిస్తున్నారు. డబ్బు అందుబాటులో లేని వాళ్లు తమ ఆస్తులను, దస్తావేజులను పందెంలో పెడుతున్నారు. నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్లపై ఆస్తులకు సంబంధించి అగ్రిమెంట్‌లు సైతం రాసుకుంటున్నారు. బహిరంగంగా వేల కోట్లు చేతులు మారుతున్నా బెట్టింగ్‌లను నిరోధించేందుకు సరైన వ్యవస్థ మనకు లేదు. కొన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు తమ పార్టీ వైపు కాకుండా ప్రత్యర్థి పార్టీల వారు గెలుస్తారని బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఎక్కడ ఖర్చు చేశామో అక్కడే రాబట్టుకోవాలనే సిద్ధాంతం కొందరు అభ్యర్థుల్లో బయలుదేరింది. ఈ క్రమంలోనే అనేక ఫేక్ సర్వేలు వెలుగులోకి వస్తున్నాయి. ఓ పార్టీ గెలుస్తుందని ఊరూపేరూ లేని సంస్థల పేరుతో సర్వేలు తరచూ వస్తున్నాయి. ఇలాంటి కంపెనీల సర్వేలు చేసే అవకాశమే ఉండదు. ఎందుకంటే.. ఎవరికి ఓటేశావు అని.. కనుక్కుని డిసైడ్ చేయడం సర్వే కాదు. కులం, మతం, వర్గం.. ఓటు వేయడానికి కారణం ఇలా ఎన్నో విశ్లేషించుకునే మేథడాలజీని ఫాలో అయిన తర్వాత ఫలితం వస్తుంది. కానీ చాలా సంస్థలు సొంతంగా సర్వేను గ్రాఫిక్ ప్లేట్‌గా ప్రకటించేస్తూ ఉంటాయి. పోలింగ్ ముగిసినా ఇలాంటి సర్వేలు రావడం వెనుక బెట్టింగ్ వ్యవహారాలు ఉంటాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

# ప్రతి రైతు నుండి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళన చెందవద్దు
- దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు
- జిల్లా కలెక్టర్ శశాంక



ఇబ్రహీంపట్నం, మే 21(తీన్మార్ న్యూస్): కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్ల, దండు మైలారంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డితో కలిసి కలెక్టర్ శశాంక్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, మెట్టీళ్లలోని ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటి, పటేల్ గూడలో రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, జిల్లా స్థాయిలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి నెంబర్:7995050714కు, రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు 1967కు, ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంట వెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 33 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగినది. 17 కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ యొక్క పరిశీలనలో కలెక్టర్ వెంట డిసిఓ ధాత్రి దేవి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మనోహర్ కుమార్ రాథోడ్, సివిల్ సప్లైస్ డీఎం విజయ లక్ష్మీ, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.





# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి




పెబ్బేరు, మే 21(తీన్మార్ న్యూస్): దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దూపం సర్వేష్, మండల సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, కౌన్సిలర్ అశ్విని సత్యనారయణ, పట్టణ ఉపాధ్యాక్షులు సునీల్ కుమార్, రాములు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, నాయకులు వినయ్, శివ, ఎల్లారెడ్డి, శివసాయి, నేష నరసింహ, రాము, వడ్డే అంజి, శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

జవహర్ నగర్, మే 21(తీన్మార్ న్యూస్): 11కేవీ జవహర్నగర్ ఫీడర్లో చెట్ల కొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటనెన్స్ పనుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ ఎర్రన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు శివాజీనగర్ ఫీడ్లోని శ్రీరామ నగర్, శివాజీనగర్, సుక్కమ్మకుంట, విఘ్నేశ్వరకాలనీ, సంతోష్నగర్, కళ్యాణ్ సులోచన ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, బాలాజీనగర్ సబే స్టేషన్ పరిధిలోని మార్కెట్ రోడ్ లో, సిల్వసీగల్లి, ముత్తుస్వామి కాలనీ, మోహన్రావుకాలనీ, వెంకటేశ్వర కాలనీ, భక్తబాయికాలనీ, వీరభద్రకాలనీ, ఎక్ససర్వీ స్మెన్కాలనీ, సుస్మిత నగర్, ఆనంద్ నగర్ కాలనీలలో మధ్యాహ్నం 3గంటల నుంచి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ లో పాల్గొన్న మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మే 21(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు జరిగిన మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడిలలో మౌలిక వసతులపై దృష్టి సారించాలని అలాగే టాయిలెట్లు లేని చోట టాయిలెట్స్ నిర్మించాలని కరెంటు, ఫ్యాన్స్, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు జిల్లా పరిషత్ నిధులతో వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్ని స్కూల్స్ లో అవేర్నెస్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, చైల్డ్ మ్యారేజ్ వంటి వాటిపై తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మంచి ఆహారం అందేలా చూడాలన్నారు. దుర్గాబాయి దేశ్ వారు అందించే టైలరింగ్ శిక్షణ, ఉచిత కంప్యూటర్ శిక్షణలో పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ రంగారావు, కందుకూరు జడ్పిటిసి జంగారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ దుర్గాబాయి దేశ్ముఖ శాఖ అధికారులు తధితరులు పాల్గొన్నారు.


# పట్టుచీర వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావుల



పెబ్బేరు, మే 21(తీన్మార్ న్యూస్): శ్రీ రంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామంలో జరిగిన మత్స్యకార సంఘం అధ్యక్షుడు మనోహర్ కూతురు ఓజశ్విని, కుమారుడు హరిసాయి పుట్టుచీర, పుట్టు పంచే వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి ఆతిథ్యం స్వీకరించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పొల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వనం రాములు, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, గోల్డ్ బాలస్వామి, మాధవరెడ్డి, సితార వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం, రాజశేఖర్, నాథమయ్య, కిషోర్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్, ఆంజనేయులు, ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే ఆదేశాలు జారీ



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కాన్ఫరెన్సు హాలులో ఆయన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ అధికారులతో సమావేశమై పరీక్షల ఏర్పాట్లను సమీక్షిస్తూ జిల్లాలో ఈనెల 24 నుండి 3 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం, తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయని, ఇంటర్ ప్రథమ సంవత్సరం 3682 మంది, ఇంటర్ రెండవ సంవత్సరం 2297 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని, పరీక్షల నిర్వహణకు సెంటర్ కు ఒకరు చొప్పున 16 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 16 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ నియమించడం జరిగిందని, పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ఫస్ట్ ఎయిడ్ మందులు, ఎమర్జెన్సీ మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్స్తో సిద్దంగా ఉండాలని, మారుమూల ప్రాంతాల నుండి వచ్చే విద్యార్దినీ విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో తీసుకువచ్చి, పరీక్ష అనంతరం వారిని తిరిగి తీసుకువెళ్లేలా బస్సులను ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ పరీక్ష జవాబు పత్రాలను ప్రోటోకాల్ ప్రకారం తరలించాలని సూచించారు. ఇంటర్ పరీక్షల కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, ఎసిపి రవి కిరణ్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, పరీక్ష కోఆర్డినేటరు ఆరుంధతి, పోస్ట్మాస్టర్ పి.బాలనరేష్, వైద్య శాఖ నుండి డాక్టర్ వంశీకృష్ణ, విద్యా శాఖ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కె.కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ ఎడిఇ సత్యప్రకాశ్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కే. పార్థ సింహ రెడ్డి, ఆర్టిసి డిప్యూటీ సూపరింటెండెంట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోల్ చీట్టిల పంపిణీ



రాజాపేట, మే 21(తీన్మార్ న్యూస్): ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ చిట్టీల పంపిణీ కార్యక్రమం రాజాపేట లో మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఆయా గ్రామాలలోని పట్టభద్రుల ఓటర్లకు ఇంటింటికి వెళ్లి పోల్ చిట్టిల పంపిణీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి కోరారు.

# హాకీ శిక్షణ కేంద్రంలో పండ్లు బిస్కెట్లు పంపిణి

**– చేసిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు**



చిట్యాల, మే 21(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోనీ ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత హాకీ శిక్షణా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఇందులో తరిదర ఆహారాన్ని పంపిణీ చేసి విద్యార్థులకు క్రీడల పట్ల కలిగే ఉపయోగాలను



తెలియజేశారు. ఈ సందర్భంగా ఉయ్యాల నాగరాజు మాట్లాడుతూ క్రీడలు మానసికనందాన్ని కలిగిస్తాయని, క్రీడల వల్ల స్నేహభావాన్ని సామాజిక స్పృహని ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాకీ క్రీడా కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్, హాకీ జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన, ఉయ్యాల లింగస్వామి, పాకాల లింగస్వామి, ఉయ్యాల నరేష్, జన్నపాల కిషన్, రాచమల్ల శ్రీనివాస్, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని హాకీ శిక్షణ కేంద్రాన్ని ప్రోత్సహించుకుంటూ వచ్చారు.

# డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పై సమగ్ర విచారణ జరిపించండి

**– తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత**



వనపర్తి ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణం లో వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ డబుల్ బెడ్రూమ్ ఇండ్ల పై తహసీల్దార్ యాదగిరి ను కలిశారు. డబుల్ బెడ్రూమ్ ఎంపిక విధానం ఎలా జరిగింది అంశం పై వివరణ కోరారు. డబుల్ బెడ్రూమ్ ఎంపిక సమయం లో నేను లేనని గత తాసీల్దార్ విధుల్లో ఉన్నట్లు తెలిపారు. సాధారణం గా డబుల్ బెడ్రూమ్ దరఖాస్తు పై పత్రిక ప్రకటన ఇస్తాము. అర్హులైన లబ్ధిదారులు అప్లై చేసున్నట్లయితే ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అధికారులు విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు లిస్టు వేసి డీప్ ద్వారా ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతు ప్రభుత్వ పథకాలు ప్రజల కోసం ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా ఉండాలి. ఈ అంశం పై 2005 సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం అందజేయలని ప్రస్తుత డబుల్ బెడ్రూమ్ ఇండ్ల లో సరైన లబ్ధిదారులు ఎంత మంది ఉన్నారు అంశం పై విచారణ జరిపి నిరుపేదలకు నివాసం లేని నిరాశ్రాయులకు చేయూత ఇవ్వలని కోరారు.

# రాజీవ్ గాంధీకి నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి




వనపర్తి ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు సమర్పించి వర్ధంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలర్పించిన అవిశ్రాంత ధీరుడు నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, అని గాంధీ వారసత్వాని పుచ్చుకొని దేశాన్ని ప్రగతి బాటలో నడిపిన అజరామరుడికి ఇవే మా ఘన నివాళులు అని గుర్తుచేసుకున్నారు.

# ఘనంగా తుర్కయంజాల్ లో రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మే 21(తీన్మార్ న్యూస్): ఆధునిక భారత దేశ సృష్టికర్త, భారత రత్న, ఐటి రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన పితామహుడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజు తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశానికి 7వ ప్రధాన మంత్రిగా అతి చిన్ని వయస్సులోనే రాజీవ్ గాంధీ దేశానికి ఎనలేని సేవలందించారని దేశం కోసం తమ కుటుంబం మొత్తం ప్రాణ త్యాగం చేసారని మరొక సారి గుర్తు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్స్ కాకుమాను సునిల్, కుంట గోపాల్ రెడ్డి, పుల్లగూరం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, కో -ఆప్షన్ రాజు గౌడ్, నాయకులు సామ భీం రెడ్డి, తాటిచెట్టు అశోక్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, గుండా శ్రీశైలం, భాస్కర్ రావ్, పన్నాల మధుసూదన్ రెడ్డి, శ్యామల, జి వి స్వామి గౌడ్, గుడ్ల అర్జున్, చెక్క బాల్ నరసింహ, దుల్ ఖాదర్, ఇందూరి చెన్నయ్య, ఎరుకలి రవి, వాసు, నిరంజన్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానేత రాజీవ్ గాంధీ

**– ఎమ్మెల్యే మెగా రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీ భవనంలో ఆయన చిత్రపటానికి తూడి మేఘారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ కి రాజకీయాల్లో ఆసక్తి లేకపోయినా తన తల్లి ఇందిరా గాంధీని అత్యంత దారుణంగా తన శరీరాన్ని జల్లెడ చేసిన విధానానికి చెలించి ఆమె అంత్యక్రియలు పూర్తి అయిన తర్వాత దేశ అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చారన్నారు. రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మునుపు ఎన్నడూ రాని లోక్ సభ స్థానాలను కైవసం చేసుకొని కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ లో రాజీవ్ గాంధీ ప్రధాని గా ఎన్నికయ్యారు. ప్రధాని అయిన తర్వాత సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారతదేశాన్ని ఐటి, టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగాలలో ప్రపంచంలో నేడు భారతదేశాన్ని అగ్రగామిగా నిలిచేందుకు పునాదులు వేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీని 1991 మే 21న మానవ బాంబు పెట్టి చంపేశారు. ఆయన వర్ధంతిని జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించారు. గాంధీ కుటుంబంలో ఇందిరా రాజీవ్, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ బిడ్డ రాహుల్ గాంధీ, కూడా తన ప్రాణాన్ని తునప్రాయంగా పెట్టి భారతదేశానికి సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయంలో కొనసాగుతున్నారు. అలాంటి వ్యక్తిని భారత దేశ ప్రజలు రేపు జూన్ 4 న వచ్చే రిజల్ట్ లో ఇండియా కూటమి ఎక్కువ లోక్ సభ స్థానాలు గెలిచి రాహుల్ గాంధీ ప్రధాని అవుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలి





**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే ఆదేశాలు జారీ**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అదేశించారు. మంగళవారం నాడు ఆయన బొమ్మలరామారం మండలం, మర్యాల గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. రిజిష్టర్లను, లారీల రవాణ వివరాలను పరిశిలించారు. ధాన్యం త్వరగా లారీలకు ఎత్తి మిల్లులలో త్వరగా అన్ లోడ్ చేయాలని, కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనలు చెందవద్దని అన్నారు. వెంట బొమ్మలరామారం తహశీలుదారు శ్రీనివాస్, సెంటర్ నిర్వాహకులు బాబు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో భాగంగా ఈనెల 27 వ తేదీన వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ పురస్కరించుకొని 25 వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుండి 27 వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు జిల్లాలో అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలు బంద్ చేయబడతాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని వైన్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు, కల్లు డిపోలను బంద్ చేయడం జరుగుతుందని, దీనిని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968, సెక్షన్ 20 (1) ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

# బెస్ట్ అవేలబుల్ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ప్రారంభం

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): గిరిజన బాల/బాలికలకు బెస్ట్ అవేలబుల్ పాఠశాల నందు ప్రవేశము కొరకు దరఖాస్తులు ప్రారంభమైనట్లు, 2024-25 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ అవేలబుల్ స్కూల్ లో ప్రవేశించుటకు గాను (10) సీట్లు ప్రభుత్వము నుండి కేటాయించబడినది. అందులో 3వ తరగతిలో బాల/ బాలికలకు (5)సీట్లు, 5వ తరగతిలో బాల/బాలికలకు (3)సీట్లు మరియు 8వ తరగతిలో బాల/బాలికలకు (2) సీట్లు కేటాయించడం జరిగింది. దరఖాస్తు ఫారములు ఉచితముగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరిలో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను చివరి తేదీ: 06.06.2024 సా: 5.00 గం.ల లోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరు. దరఖాస్తుతో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల, ఆదాయ ధృవీకరణ పత్రము వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లకు మించి వుండరాదు, ఆధర్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్ మరియు (2) లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గజిటెడ్ అధికారి సంతకముతో జత పరుచవలయును. ఆసక్తి గల గిరిజన బాలుర /బాలికలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోగలరని కొరనైనది, గడువు తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. సమాచారము కొరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నిరీక్షణ చైల్డ్ కేర్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ కె.గంగాధర్





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని నిరీక్షణ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ను మంగళవారం జిల్లా పరిశీలన కమిటీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా అదనపు కలెక్టర్ దత్తతకు అర్హత కలిగిన పిల్లలను చట్ట ప్రకారం దత్తత ప్రక్రియలోకి తీసుకొచ్చేలా చర్యలు చేపట్టాలని, అలాగే పిల్లలకు ఉచిత విద్య అందించే దానిలో భాగంగా ఈ బాలలకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద విద్యను అందిద్దామని అందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ప్రతి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ లలో బాలల న్యాయ చట్టం తప్పనిసరిగా అమలుపరచాలని, అందుకు అధికారులకు స్వచ్ఛంద సంస్థలు సహకరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కేవి.కృష్ణవేణి, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ చందనేశ్వరి, డిబిసి సభ్యులు బాలల సంక్షేమ సమితి చైర్మన్ బండారు జయ శ్రీ, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు డాక్టర్ వంశీకృష్ణ, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ దశరథ, ఇన్స్టిట్యూషనల్ కేర్ అధికారి అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

**కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి**



జవహర్ నగర్, మే 21(తీన్మార్ న్యూస్ ): జవహర్ నగర్ కార్పొరేషన్లోని అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వ భూములను అమాకయక ప్రజలకు అమ్ముతూ మోసం చేస్తున్న అక్కమార్కులను వదిలిపెట్టేదే లేదని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. కార్పొరేషన్లోని ప్రభుత్వ భూముల్లోని పలు సర్వే నెంబర్లలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై మంగళవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి ఉక్కుపాదం మోపారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను ఆసరగా చేసుకుని పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ నిర్మాణాలను నెలమట్టం చేశామని అన్నారు. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ఆత్మకూర్, మే 21(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాంకేతిక టెక్నాలజీ విప్లవం ద్వారా భారతదేశాన్ని ఐటి, టెలికాం మరియు అంతరిక్ష పరిశోధన రంగంలో ప్రపంచంలో నేడు భారతదేశ అని అగ్రగామిగా నిలిచింది కునాధలు వేసిన భారతరత్న దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఆత్మకూరు కాంగ్రెస్ పార్టీగా ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మాజీ మండల అధ్యక్షులు రహమతుల్ల, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ తులసిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్, ఎస్.టి.డి



శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు, గడ్డం శ్రీనివాసులు దస్తగిరి, నాగేంద్రం, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి

**– కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్**


రాజాపేట, మే 21(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఘన నివాళులర్పించి మౌనం పాటించారు. ప్రధానిగా ఉన్న సమయంలో 71 – 72 పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేశారన్నారు. ముఖ్యంగా ఐటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇండస్ట్రియల్ సాధించడంలో ముందున్నారన్నారు. యువత అయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాంజీ నాయక్ నాయకులు, నమిల కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు ఐరేణినవీన్ కుమార్, గౌర బక్కయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్ రామ్ రెడ్డి, నర్సెట్టి కనకయ్య,



సిద్ధులు, మేడిశెట్టి సురేష్, రంగల్ల శీను, బొద్దుల స్వామి, కమలాకర్ రెడ్డి, హరీష్, పి భద్రయ్య, మండల్ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, గ్రామ మహిళా అధ్యక్షురాలు ఆకిరెడ్డి ఉమా, సోమరం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించండి
- అచ్చునూరి కిషన్ తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యుడు



ములుగు, మే 21 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కిషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను, సిబ్బందిని ఓటు అభ్యర్థిస్తూ మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, వామపక్ష పార్టీలు, తెలంగాణ జన సమితి, న్యూడెమోక్రసీ, పీఆర్టియూ, ఎస్టియూటిఎస్, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల మద్దతుతో మీ ముందుకు వస్తున్నా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న'కు మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించగలరని ప్రతి ఒక్కరిని పేరుపేరున వేడుకుంటున్నారు. తీన్మార్ మల్లన్న వ్యక్తి కాదు ఒక మహా శక్తి, పోరాట యోధుడు, సామాన్య ప్రజలకు ఏలాంటి ఆపద వచ్చినా అనునిత్యం అండగా నిలిచే మానవతా వాది, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేసి వంద రోజులు జైలు జీవితం గడిపిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో అవిశ్రాంతంగా పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్ననే అని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. అనేక మంది పేద ప్రజలకు ఆసరాగా ఉంటు వరదల సమయంలో ముంపు ప్రాంతాల ప్రజలకు, కరోనా కష్ట కాలంలో తిండిలేక అనేక ఇబ్బందులు పడుతున్న వారి బాధను చూసి చలించి వారికి నేనున్నాను అనే మనోధైర్యాన్ని ఇచ్చి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించినా వ్యక్తి తీన్మార్ మల్లన్న అని కిషన్ చెప్పుకచ్చారు. ఉద్యోగుల పై ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన 317 జీవో ను రద్దు చేయాలని ఆమరణ దీక్ష చేసి వారి పక్షాణ నిలబడి పోరాటం చేసిన వ్యక్తి మల్లన్న, అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 నిరుద్యోగుల మధ్య వేర్పాటువాదన్ని సృష్టించి నిరుద్యోగ యువతను అనేక రకాలుగా ఇబ్బందుల పాలు చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం. కావున ఇప్పుడు ఉన్న ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల సాధనకై సానుకూలమైన వైఖరితో ఉంది కాబట్టి విద్యావంతులైన మీరందరూ ఒకసారి ఆలోచించి మీ తరుపున నిలబడి, కలబడే ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకే మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి పెద్దల సభకు పంపాలని కోరుతున్నాననన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్, యూత్ కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు కుక్కల నాగరాజు, మధు, కోటి, అశోక్, శ్రావణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ లో ప్రవేశానికి దరఖాస్తులు ప్రారంభం

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 21(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న యువతి యువకులు ప్రభుత్వ మరియు ప్రైవేటు పారిశ్రామిక శిక్షణా సంస్థలలో ఐటీఐ 2024– 2025, మొదటి విడత ప్రవేశానికి గాను దరఖాస్తులు ప్రారంభమైనట్టు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు చివరి తేదీ. 10.06.2024, కావున విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు పదవ తరగతి మార్క్స్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, బోనోఫైడ్ 1నుండి 10 వ తరగతి వరకు మొదలగునవి ఆన్లైన్ లో అప్లోడ్ చేసుకోవాలని బి.హరికృష్ణ ప్రిన్సిపాల్ / కన్వీనర్ ప్రభుత్వ ఐటీఐ ఆలేరు తెలిపారు. ఈ అడ్మిషన్లు ఆన్లైన్ పద్ధతిన జరగనున్నట్లు, వెబ్సైట్ అడ్రస్ https://iti.telangana.gov.in లాగిన్ అవ్వాలని, ఏదైనా సందేహాలు ఉంటే 9866843920 ను సంప్రదించాలని కోరారు.

# రేవ్ పార్టీకి 50 లక్షలు

హైదరాబాద్, మే 21: బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీలో జరిగిన రేవ్ పార్టీ ఘటనలో బెంగళూరు పోలీసులు కీలక వివరాలు వెల్లడించారు. ఈ పార్టీలో సుమారు 150 వరకు పాల్గొన్నారని ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు వెల్లడించారు. ఫాంహౌస్‌లో పట్టుబడిన సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదని సమాచారం. ఈ రేవ్ పార్టీలో దక్షిణాది చిత్ర పరిశ్రమలకు చెందిన సినీ నటీనటులతో పాటు.. వ్యాపార, రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నారని తెలుస్తోంది. టాలీవుడ్ నటి హేమ పాల్గొన్నట్లుగా బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానంద్ స్పష్టం చేశారు. ఆమె నిన్న విడుదల చేసిన వీడియో ఎక్కడి నుంచి తీశారో విచారణ చేస్తున్నట్లుగా చెప్పారు. ఈ ఈవెంట్లో పాల్గొనేందుకు రూ. 50 లక్షలు ఎంట్రీ ఫీజు ఉంటుందని చెప్పారు. అలా వంద మంది పాల్గొన్నట్లు చెప్పారు. ఈ పార్టీలో ప్రజా ప్రతినిధులెవరూ పాల్గొనలేదని కమిషనర్ వెల్లడించారు. ఈ కేసును ఎప్పుగూడ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశామని.. శాంపిల్స్ నివేదికలు వచ్చిన తర్వాత.. డ్రగ్స్ కొనుగోలుదారులపై ప్రత్యేక చట్టం ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రగ్స్ పెడ్లర్‌పైన కూడా చర్యలు ఉంటాయని చెప్పారు. అరెస్టు అయిన వారి సెల్ ఫోన్లు సీజ్ అయ్యాయని చెప్పారు. రేవ్ పార్టీకి ప్రజా ప్రతినిధులు ఎవరూ వచ్చినట్లు సమాచారం లేదని, ఇద్దరు నటులు పట్టుబడినట్లుగా బెంగళూరు పోలీస్ కమిషనర్ బి.దయానంద చెప్పారు. హెబ్బగోడిలోని జీఆర్ ఫాంహౌస్ లో వాసు బర్త్‌డే పేరుతో సన్ సెట్ టూ సన్ రైస్ అనే సబ్ టైటిల్‌తో ఈ పార్టీ నిర్వహించారు. ఈ పార్టీలో నిషేధిత డ్రగ్స్ ను గుర్తించారు. ఎండీఎంఏ పిల్స్ తో పాటు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు వాడినట్లు పోలీసులు గుర్తించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా పేరున్న వ్యక్తులు ఈ పార్టీకి హాజరై రాత్రంతా డీజే సౌండ్ మధ్య ఎంజాయ్ చేసినట్లుగా పోలీసులు చెబుతున్నారు. సీసీఎల్ పోలీసులు రైడ్ చేసిన తర్వాత తెలుగు రాష్ట్రాలకు చెందిన పేరున్న వారు కర్ణాటక సరిహద్దులో నివసించే కొంత మంది ఈ పార్టీకి హాజరైనట్లు చెబుతున్నారు. పార్టీలో ఉన్నవారి అందరి నుంచి శాంపిల్స్ సేకరించామని, ఎవరు డ్రగ్స్ తీసుకున్నారనే విషయాన్ని గుర్తిస్తామని పోలీసులు చెప్పారు. వీరిలో 25 మంది వరకూ యువతులు, డీజేలు, మోడల్స్, నటీనటులు, టెకీలు ఉన్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటి వరకూ ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో సిద్ధిఖీ, రణధీర్, రాజులను డ్రగ్స్ పెడ్లర్లుగా గుర్తించారు.

# రాకేష్ వైద్యఖర్చులకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాల, మే 21(తీన్మార్ న్యూస్): మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మెట్టు రాకేష్ గత కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతూ ఇంటివద్దనే ఉంటున్నాడు. మంగళవారం శ్రీరామాంజనేయ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు రాకేష్ ను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం లారీ యూనియన్ అసోసియేషన్ తరుపున రూ. 10వేల నగదును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోడె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మెట్టు నరేందర్, మెట్టు అచ్చయ్య, రూపని దుర్గయ్య, వంగూరి మల్లేష్, పాకాల నాగరాజు, పొలిమేర గాలయ్య, ఈరమల్ల ముత్యాలు, మెట్టు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# మేడారం ఆలయ అధికారులు కీలక ప్రకటన

మేడారం: మేడారం తాడ్వాయి మేడారంలోని, వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఈ నెల 29. 30 తేదీల్లో మూసివేస్తున్నట్లు పూజారులు ప్రకటించారు. స్థల కేటాయింపుపై ప్రభుత్వం, దేవాదాయ అధికారుల తీరును నిరసిస్తూ ఆ తేదీల్లో ప్రాంగణం వద్ద ధర్నా నిర్వహించనున్నామని వెల్లడించారు. 1993లో మేడారం జాతర భవిష్యత్తు అవసరాల కోసం వరంగల్‌లోని కేంద్ర కారాగారానికి ఎదురుగా 1000, గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఇందులో ఏడాది క్రితం భద్రకాళి, మెట్టుగుట్ట, మేడారం జాతర నిధులతో ధార్మిక భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని, స్థలాన్ని భద్రకాళి దేవస్థానం అధీనంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థలం వనదేవతలదని నిర్మాణ ఖర్చులను జాతర ఆదాయం నుంచి ఇస్తామని, స్థలం, భవనం అప్పగించాలని పూజారులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంత్రి సీతక్క, కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులకు వినతిపత్రాలిచ్చినా స్పందన లేకపోవడంతో గద్దెలు, ప్రాంగణానికి తాళాలు వేసి, ధర్నా నిర్వహించను న్నామని పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు తెలిపారు.

# తెలంగాణలోని పది వర్సిటీలకు ఇన్‌చార్జి వీసీల నియామకం

హైదరాబాద్ : తెలంగాణ పది యూనివర్సిటీలకు ఇన్‌చార్జ్ వీసీలుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నేటితో గత వీసీల పదవీ కాలం ముగిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 మే 22న పది వర్సిటీలకు వీసీలను నియమించింది. ఓయూ, కాకతీయ, జేఎన్‌టీయూ,శాతవాహన, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివ ర్సిటీ, జవహర్‌లాల్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీల వీసీల పదవి కాలం నేటితో ముగియగా. సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీకి దాన కిశోర్, జేఎన్టీయూ బాధ్యత లను బుర్ర వెంకటేశ్‌కు అప్పగించింది. కాకతీయ యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ రిజ్వీ, తెలంగాణ వర్సిటీకి సందీప్ సుల్తానియా, తెలుగు యూనివర్సిటీ బాధ్యతలను శైలజ రామయ్యర్‌కు అప్పగించింది. మహాత్మా గాంధీ వర్సిటీకి నవీన్ మిట్టల్, శాతవాహన సురేంద్ర మోహన్, జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్‌కి జయేశ్ రంజన్, పాలమూరు వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా నదీం అహ్మద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇక పంచాయతీ పోరు..

## పెరిగిన ఆశావాహుల సందడి

## సిద్ధమవుతున్న నాయకులు,యువత రిజర్వేషన్పై సమాలోచనలు

నాగర్ కర్నూల్: పల్లెల్లో పంచాయితీ ఎన్నికల వేడి మొదలైంది. ఆశావహుల సందడి పెరిగింది. ఇటీవలే పార్ల మెంటు ఎన్నికలు జరగగా రాబోయేవి గ్రామ పంచాయతీ ఎన్నికలే కావడంతో అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో సహకరించిన నాయకులకు ప్రస్థుతం ఎన్నికల్లో అవకాశాలు లభించనున్నాయి. పంచాయితీ ఎన్నికల కోసం అధికారులు ఏర్పాట్లలో ఉన్నారు. ఏసమయంలో నైనా నోటిఫికేషన్ వస్తుందనే ఆలోచనలో అధికారులు సిద్ధమై యడంతో ఉన్నారు. పార్లమెంటు ఎన్నికలు ముగియడంతో జూన్ 4వ తేదీన ఫలితాలు విడుదల కానున్నాయి. ఆ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా పచ్చజెండా ఊపి ఎన్నికల నిర్వహణ కోసం కసరత్తు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తుంది. జూన్ చివరివారం లో గ్రామ ప్రథమ పౌరుడి ఎన్నిక కోసం ఎలక్షన్ జరిగే అవకాశం ఉంది. అలాగే జులై మాసం చివరి కల్లా జడ్పిటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సైతం ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## సిద్ధమవుతన్న నాయకులు, యువత

స్థానిక సంస్థల ఎన్నిల కోసం గ్రామీణ. ప్రాంతాల నాయకులు. యువకులు ఇప్పటి నుంచె సమాలోచనలు చేస్తున్నారు. ఏ గ్రామంతో ఏ రిజర్వేషన్ వస్తుందోనని సుదీర్ఘ చర్చలు జరుపుతున్నారు. పాత రిజర్వేషన్ ఉంటుందా. లేదా, మార్పు తుండా అని బేరీజు వేసు కుంటున్నారు. వారీగా రిజ ర్వేషన్ల ఎవరైతే బాగుంటుదోనని పేర్లను




గ్రామపంచాయతి కార్యాలయము

ఖరారు చేసే పనిలో పార్టీల నాయకత్వం కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి నుంచే ఆశావాహులు రంగంలోకి దిగుతున్నారు. ఆర్థికంగా ఉన్న నాయకులను నిలబెట్టేందుకు పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. లింగాల మండలంలో 23 పంచాయితీలు ఉన్నాయి. గత ఎన్నికల్లో రెండు మూడు మినహ అన్నీ అప్పుడు అదికారంలో ఉన్న బిఆర్ఎస్‌ఎపర్టీ కైవసం చేసుకోగా, ప్రస్తుతం పంచాయితీల్లో అధికారుల పాలన కొనసాగుతుంది. అధికారపార్టీ మద్దతు ఉంటేనే గెలుపు రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీ మద్దతు ఉంటేనే గెలువు సాధ్యమవు తుందని, ఆపార్టీ నుంచే టికెట్ పొందేందుకు ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యక్తి ముఖ్యమని, పార్టీ కాదని. మరికొందరు వాదిస్తున్నారు. ఏ పార్టీ తరపున ఎవరికి పోటీ ఉంటుందో ఇప్పటి నుంచే గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. జూన్ చివరి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటున్నాయని'' సిఎం రేవంత్ ప్రకటించటంతో పల్లెల్లో ఇప్పటి నుండి ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మరి కొందరు రిజర్వేషన్ అనుకూలిస్తే సర్పంచ్ నీకు, ఎంపీటీసీ నాకు అంటూ లెక్కలు వేసుకుంటున్నారు. ఏదీ ఏమైనా పార్లమెంట్ ఎలక్షన్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల సమరం ఉ ండడంతో గ్రామాల్లో ఓటర్లకుఇక పండగేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# సిద్దిపేట నుండి సిరిసిల్ల కు రైల్వే లైన్ భూసేకరణ

సిద్ధిపేట: జిల్లాలోని చిన్నకోడూరు నారాయణరావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చెయ్యాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆదేశించారు కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వే ప్రాజెక్టు ముఖ్య అధికారులు, రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రైల్వే అదీకారులు ఈ సమావేశంలో జిల్లాలో చిన్నకోడూరు, నారాయణ రావు పేట మండలాల్లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ వివరాలు గురించి రైల్వే అధికారులు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ.. చిన్నకోడూరు మండలం లో పెద్దకోడుర్, చిన్నకోడూరు మాచాపూర్ గంగాపూర్ విఠలాపూర్ నారాయణరావు పేట, మండలం లో గుర్రాల గొంది, జక్కాపూర్ గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న భూసేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆయా మండల తహసీల్దార్ లకు తెలిపారు. ఆయా భూసేకరణను వేగంగా పూర్తి చేసి రైల్వే అధికారులకు అప్పగించాలని తెలిపారు. కొన్ని గ్రామాల్లో స్టోన్ బ్లాస్టింగ్ వలన పంట నష్టపోతున్న రైతులు నష్ట పరిహారం అందాకే పనులు జరపాలని, రైతులు అడ్డుతగులుతున్నారని తెలుపగా త్వరగా నష్ట పరిహారం అందించాలని కలెక్టర్ రైల్వే అధికారులకు తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డిఓ పి. సదానందం, రైల్వే అధికారులు మూర్తి, జనార్ధన్ ఇతర అధికారులు అయా మండల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడైన ఆహారపదార్థాలు...

## హోటళ్లలో షాకింగ్ సీన్స్

హైదరాబాద్: హైదరాబాద్ లో ఎక్కడ చూసిన హోటళ్లు, రెస్టారెంట్లు భారీగా కనిపిస్తుంటాయి. ఆహార ప్రియులు కూడా అంతే స్థాయిలో అక్కడికి వెళ్తుంటారు. ఇష్టమైన ఆహారాలను తినేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఇక వీకెండ్స్ వస్తే?. చాలా కుటుంబాలు రెస్టారెంట్లకు వెళ్లాల్సిందే అన్నట్లు ఉంటుందపెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్లకు వె?ళ్తే ఆహార ప్రమాణాలను పాటిస్తారనే భావన అందరిలోనూ ఉంటుంది. అయితే చాలాచోట్ల అలాంటి పరిస్థితులు కనిపించటం లేదు. ఆకస్మికంగా చేస్తున్న తనిఖీల్లో వారి డొల్లతనం బయటపడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. హైదరాబాద్ లోని లక్డీకాపుల్ పరిధిలోని పలు హోటళ్లలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ టాస్క్ ఫోర్స్(తెలంగాణ) బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఇందులో షాకింగ్ నిజాలు బయటికి వచ్చాయి. లక్డీకాపుల్ లో ఉన్న 'రాయలసీమ రుచులు' హోటల్ లో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇక్కడ పాడైపోయిన పలు ఆహార పదార్థాలను గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలను అధికారులు పేర్కొన్నారు.

**– పాడైపోయిన 20 కేజీల మైదా పిండిని గుర్తించారు.**

**– పురుగులు పట్టి పాడైపోయిన 2 కేజీల చింతపండును గుర్తించారు.**

**– ఉపయోగించే గడువు తేదీ ముగిసిన పాలను గుర్తించారు.**

**– 168 గోలిసోడా బాటిళ్లను సీజ్ చేశారు. వీటికి తయారీ లైసెన్స్ లేదు.**

**– వెజ్ – నాన్ వెజ్ నిల్వ చేసే పద్ధతిలో ప్రమాణాలను పాటించటం లేదు.**

**– హోటల్ లో పరిశుభ్రత సమస్యలు ఉన్నాయి.**

ఇదే ప్రాంతంలో ఉన్న లో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇక్కడ కూడా లోపాలను గుర్తించారు. ఆహార పదార్థాల నిల్వ నిర్వహణ పద్ధతులు సరిగా లేవని తేలింది. పరిశుభ్రతతో పాటు నీటి సమస్యలను గుర్తించారు. కొన్ని ఆహారపదార్థాలను విశ్లేషించేందుకు ల్యాబ్ కు పంపినట్లు అధికారులు ప్రకటించారు. ఖైరతాబాద్ లోని కామత్ హోటల్ లో కూడా తనిఖీలు జరిగాయి. తయారీ వివరాలు లేనినూడిల్స్ తో పాటు టీ పొడి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువు రూ. 25వేలుగా ఉంది.హోటళ్లు, రెస్టారెంట్లకు వెళ్లే ప్రజలు అక్కడ దొరికే ఆహారాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఆహార ప్రమాణాల విషయంలో అనుమానాలు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా?. హోటళ్లు,రెస్టారెంట్లు పరిశుభ్రతతో పాటు నిర్ణయించిన ఆహార ప్రమాణాలను పాటించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

# ఆ ముగ్గురు ఎమ్మెల్యేల కథేంటీ

హైదరాబాద్: బిజెపికి సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సచివాలయంలో భేటీ అవ్వడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి,ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ ఆదివారం రేవంత్ ను కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహణకై ఈసీ పర్మిషన్ కోసం వెయిట్ చేస్తుండగా.. ఈ ముగ్గుకు ఆయనతో భేటీ అయ్యారు. పలు రైతు సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ కు రిప్రెసెంటేషన్ ఇచ్చారుపైకి ముగ్గురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని రైతు సమస్యల పరిష్కారం కోసం కలిసినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికిని అంతర్గతంగా మాత్రం రాజకీయ వర్గాల్లో మరో రకమైన డిస్కషన్ నడుస్తుంది. బిజెపికి సంబంధించిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు గతంలో కాంగ్రెస్తో అవినాభావ సంబంధం ఉంది. బిజెపి శాసనసభా నేతగా ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్నికలకు ఆరు నెలల ముందు కాంగ్రెస్ నుంచి బిజెపి పార్టీలో జాయిన్ అయి నిర్మల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అందువల్ల ఆయన ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులతో కూడా నిరంతరం టచ్ లో ఉంటారనే ప్రచారం ఉంది. ఇక మరో ఎమ్మెల్యే రామారావు పటేల్ కు కూడా ఇదే నేపథ్యముంది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గతంలో రాజకీయంగా అంతగా ఆక్టివ్ గా లేని వ్యక్తి. కానీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ఆయన ఎప్పుడూ నెగటివ్ గా స్పందించిన సందర్భాలు లేవు.ఈ ముగ్గురు బిజెపి ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి తో సచివాలయంలో సమావేశం వెనక పార్టీ మార్పు ఉండొచ్చనే చర్చ నడుస్తుంది. వాస్తవానికి రైతు సమస్యలపై గనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి తరఫున వినతి పత్రాలు అందించాలనుకుంటే.. ఆ పార్టీ శాసనసభ పక్షం హోదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి పార్టీలోని మిగతా ఎమ్మెల్యేలు అందరికీ సమాచారం ఇవ్వాల్సింది. అలా కాదనుకుంటే రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓ బహిరంగ లేఖ రాసినా సరిపోయేది. కానీ,ఇక్కడ అలా జరగలేదు. టీ–బీజేపీ శాసనసభా పక్ష హోదాలో ఉన్న ఏలేటి మహేశ్వర్ రెడ్డి మిగతా ఎమ్మెల్యేలందరికీ సమాచారం అందించనట్టు తెలుస్తోంది. అందువల్లే ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి ని కలవడం వెనక పార్టీ మార్పే మెయిన్ రీజన్ అయ్యి ఉంటుందనే డిస్కషన్ జరుగుతోంది.

# రేవ్ పార్టీ కలకలం

బెంగళూరు, మే 21: బెంగళూరులో ఓ రేవ్ పార్టీని అక్కడి సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) భగ్నం చేశారు. నగరంలోని ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలో ఓ ఫాం హౌస్‌లో ఈ పార్టీ జరిగింది. స్థానిక జీఆర్ ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ పేరుతో పెద్ద ఎత్తున రేవ్ పార్టీని నిర్వహించినట్లుగా బెంగళూరు సీసీబీకి సమాచారం అందడంతో వారు ఆకస్మిక దాడులు చేశారు. ఈ రేవ్ పార్టీలో భారీగా లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా యువతీయువకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది పోలీసులు గుర్తించారు. ఆయన గోపాల్ రెడ్డికి చెందినదని పోలీసుల విచారణలో తేలింది. రేవ్ పార్టీలో పోలీసులు మాదక ద్రవ్యాలను భారీగా గుర్తించారు. ఈ పార్టీలో ముఖ్యంగా తెలుగు రాష్టాల కు చెందిన వారే అధికంగా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. రేవ్ పార్టీలో తెలుగు సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నారని తెలిసింది. ఈ రేవ్ పార్టీలో వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ పేరుతో పాస్ ఉన్న కారు కూడా గుర్తించినట్లు తెలిసింది. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకుంది. అయితే, సినీ నటి హేమ కూడా ఈ పార్టీలో పాల్గొన్నట్లుగా వదంతులు వచ్చాయి. దీనిపై ఆమె స్పష్టత ఇచ్చారు.నేను హైదరాబాద్ లోనే ఉన్నాను. నాకు బెంగుళూరు రేవ్ పార్టీతో సంబంధం లేదు. అనవసరంగా నన్ను లాగుతున్నారు. కన్నడ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదు" అని సినీ నటి హేమ తెలిపారు. పార్టీలో లీడర్లు, టాలీవుడ్ సెలబ్రిటీలు బెంగళూరులో జల్సా చేస్తూ పట్టుబడ్డ 100 మందికి సంబంధించిన బిగ్ బ్రేకింగ్.. ఈ పార్టీకి పలువురు లీడర్లు, టాలీవుడ్ సెలబ్రిటీలు కూడా హాజరైనట్టు బెంగళూరు మీడియా రిపోర్ట్ చేస్తోంది. బెంగళూరులో ఎలక్ట్రానిక్ సిటీ సమీపంలోని ఫామ్‌హౌస్‌పై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దాడి చేసింది. ఉ.ఖీ ఫామ్‌హౌస్‌లో తెల్లవారుజాము 3గంటల వరకు పార్టీ జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. తనిఖీల్లో డ్రగ్స్ కూడా పట్టుబడటం సంచలనంగా మారింది. 17 ఎండీఎంఏ ట్యాబ్లెట్లు, కొకైన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. బెంగళూరు, ఏపీ, తెలంగాణ నుంచి 100 మందికి పైగా హాజరయినట్లు తెలుస్తోంది. ఈ పార్టీలో 25 మందికి పైగా యువతులు ఉన్నట్లు చెబుతున్నారు. ఉ ఖీ ఫామ్‌హౌస్.. అంటే గోపాల్‌రెడ్డి ఫామ్‌హౌస్..? కాన్ కార్డ్ యజమాని గోపాల్‌రెడ్డి.. ఈయన ఫామ్‌హౌస్‌లో ఇంత పెద్ద పార్టీ ఎందుకు జరిగింది..? తెలంగాణకు చెందిన వాసు అనే వ్యక్తి ఈ పార్టీని హోస్ట్ చేసినట్లు చెబుతున్నారు. హైదరాబాద్‌కి చెందిన వాసు పూర్తి డీటెయిల్స్ ఏంటి..? పుట్టినరోజును ఇంత గ్రాండ్‌గా ఎందుకు ప్లాన్ చేశారు..? 100 మందిని పిలిచారు.. ఇందులో ఎంఎఖలు, సెలబ్రిటీలు ఉన్నట్టుగా చెప్తున్నారు. దీనిపైనే ఇప్పుడు పూర్తి సమాచారం రాబట్టే పనిలో ఉన్నారు బెంగళూరు ఎలక్ట్రానికిక్ సిటీ పోలీసులు. సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఇప్పటికే ఈ రేవ్ పార్టీపై కేసు నమోదు చేసింది.ఈ రేవ్ పార్టీకి హైఎండ్, పోష్ కార్లు చాలా వచ్చాయ్. వాటిల్లో ఓ బెంజ్ కార్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది. దానికి కారణం.. ఆ కార్‌పై ఏపీ ఓఒం కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్టిక్కర్ ఉంది. ఈ కారుతో తనకు ఎలంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆ కారు తనది కాదని..

తన పేరు ను ఎవరో వాడుకుంటున్నారని చెప్పారు. రేవ్ పార్టీకి చాలా మంది సెలబ్రిటీలు కూడా హాజరైనట్టు చెప్తున్నారు. టాలీవుడ్‌కి చెందిన కొందరిని పోలీసులు విచారిస్తున్నట్టు సమాచారం. కన్నడ మీడియాలో నటి హేమ పేరు సర్క్యులేట్ అవుతోంది. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని హేమ స్పష్టం చేశారు. రేవ్ పార్టీలో తాను ఉన్నట్టు కన్నడ ఛానెల్స్‌లో, మీడియాలో వచ్చిన వార్తల్ని ఖండించారు.

# వరంగల్ కు ఎయిర్ పోర్టు

వరంగల్: దశాబ్దాలుగా వరంగల్ వాసులు ఆశగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుంది. వరంగల్ విమానాశ్రయం నిర్మాణానికి ఉన్న అడ్డంకులు ఒక్కొక్కటిగా వీడుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన తరవాత వరంగల్ విమానాశ్రయం వ్యవహారాలపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వరంగల్ ప్రాంతీయ విమానాశ్రయం విషయంలో కొంతకాలంగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ సైలెంట్‌గా ఉంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ.. వరంగల్ విమానాశ్రయాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ప్రకటించారు. దీంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై ఏఏఐ అధికారుల్లో కదలిక వచ్చింది. ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై సమీక్షించేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల బృందం త్వరలో రాష్ట్రానికి రానున్నట్లు తెలుస్తోంది. వరంగల్‌లో ప్రస్తుతం ఎయిర్ స్ట్రిప్‌ను పరిశీలించి, ఉన్నతాధికారులతో చర్చలు నిర్వహించనున్నట్లు సమాచారం. అప్పుడు ఎయిర్ పోర్టును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమా? లేక మునుపటి ప్రభుత్వం నిర్ణయం ప్రకారం దశల వారీగా అభివృద్ధి చేస్తారా అనేది తేలనుంది. వరంగల్ ఎయిర్‌పోర్ట్స్ నిర్మాణానికి 706 ఎకరాల భూమిని కేటాయించారు. దానికి అదనంగా మరో 253 ఎకరాలు కేటాయిస్తూ అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్‌కు ముందు ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు హైదరాబాద్ జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి కూడా అనుమతులు తీసుకోవాల్సి ఉందని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభుత్వం నుంచి వచ్చిన భూమి కేటాయింపు ఉత్తర్వులతో ఏఏఐ అధికారులు వరంగల్‌లో పర్యటించారు. విమానాశ్రయం నిర్మాణం, అక్కడి పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. దాని తరువాత ఏఏఐ అధికారుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఎలాంటి సమాచారం లేదు. దీంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై అయోమయం నెలకొంది. విమానాశ్రయ నిర్మాణం కోసం పరిశీలన చేశారా? లేక మరేదైనా కారణాలతో సర్వే చేశారా? అనే విషయంపై ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టత రావాల్సి ఉంది. వరంగల్ విమానాశ్రయాన్ని దశల వారీగా విస్తరించాలని గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. తొలుత ఏటీఆర్ స్థాయి చిన్న విమానాల రాకపోకలు సాగించేలా ఎయిర్‌పోర్ట్ నిర్మించాలనుకున్నారు. ఇందు కోసం 253 ఎకరాలను కేటాయించింది. అయితే ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కనీసం 400 ఎకరాలు కావాలని ఏఏఐ అధికారులు తమ నివేదికలో వెల్లడించారు. అలాగే విస్తరణకు సుమారు రూ. 1,200 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే అంత మొత్తాన్ని ఖర్చు చేసేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ సమయంలో ఆసక్తి చూపలేదని ఏఏఐ అధికారులు తెలిపారు. అయితే వరంగల్ విమానాశ్రయంలో రూ. 400 కోట్ల నుంచి రూ. 500 కోట్లతో విమానాల రాకపోకలకు ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అణుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సూచించింది. కానీ దానిని నిపుణులు వ్యతిరే కించారు. ఒకేసారి నిర్మాణాన్ని చేపడితే అన్ని రకాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని సూచించారు. అంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఆ విషయం కాస్తా అటకెక్కింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించడంతో ఎయిర్ పోర్ట్ నిర్మాణం అంశం తెరపైకి వచ్చింది. విమానాశ్రయ నిర్మాణానికి రేవంత్ సర్కార్ సుముఖత వ్యక్తం చేసినా అది ఏ స్థాయిలో ఉంటుందో తెలియాల్సి ఉంది.

# ఆ ఆరుగురు ఎవరు....?

హైదరాబాద్: తెలంగాణలో మంత్రి వర్గం విస్తరణపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కేబినెట్ లో సీఎంతో కలిపి మొత్తం 12 మంది మంత్రులు ఉన్నారు. సాధారణంగా ముఖ్యమంత్రితో కలిపి కేబినెట్ లో మొత్తం 18 మంది మంత్రులు ఉండొచ్చు. అంటే ఇంకా రేవంత్ కేబినెట్ లో ఆరుగురి వరకు అవకాశం ఉంది. అయితే కేబినెట్ లో చోటు దక్కించుకోవడం కోసం ఆశావహులు ప్రయత్నాలు ఇప్పటికే మొదలు పెట్టారు. మొదట్లో లోక్ సభ ఎన్నికలు అనంతరమే కేబినెట్ విస్తరణ ఉంటుందని పీసీసీ వర్గాలు వెల్లడించినా..... ఇప్పటివరకు దాని ఊసే లేదు. మిగిలిన ఆరుగురు మంత్రులను జిల్లాలు, సామాజిక వర్గం ఆధారంగా ఎంపిక చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలోనే అనేక సార్లు తెలిపారు. ప్రస్తుతం కేబినెట్ లో హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజమాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. వరంగల్, నల్గొండ, కరీంనగర్ నుంచి ఇద్దరు చొప్పున మంత్రులు ఉండగా...... మహబూబ్ నగర్ లో ముఖ్యమంత్రి తో కలిపి ఇద్దరు మంత్రులు, మెదక్ లో ఒకరు.....ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. అయితే ఇప్పటి వరకు ప్రాతినిధ్యం లేని జిల్లాలకు అవకాశం కల్పిస్తూ......సామాజిక వర్గాల వారీగా ఈ ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇక భాగ్యనగరం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ లేకపోవడంతో...... బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యేను కాంగ్రెస్ కు చేర్చుకుని ఆయనకు మంత్రి పదవి కట్టబెడతారని సమాచారం. రంగారెడ్డి నుంచి పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పోటీ పడుతున్నారు. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో కూడా ఇద్దరు చొప్పున కాంగ్రెస్ నేతలు తమకే మంత్రి పదవి ఇవ్వాలని హైకమాండ్ తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కేబినెట్ లో సామాజిక వర్గాల ఈక్వేషన్ పరిశీలిస్తే...... సీఎం రేవంత్ రెడ్డితో కలిపి ఓసీ వర్గానికి చెందిన మంత్రులు మొత్తం ఏడుగురు ఉండగా.....ఇద్దరు బీసీ, ఇద్దరు ఎస్సీ, ఒక్క ఎస్టీ మంత్రి ఉన్నారు. కేబినెట్ లో మైనారిటీ నేతలు లేకపోవడంతో ఆ వర్గానికి చెందిన వారికి దక్కే అవకాశం ఉంది. ఇటు బీసీ, ఎస్సీల సంఖ్య కూడా కేబినెట్ లో పెంచనునట్టు తెలుస్తుంది.ఇదిలా ఉంటే మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నారట. లోక్ సభ ఎన్నికల ఫలితాలు అనంతరం చేద్దామా? లేక స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక చేద్దామా ? అని సీఎం మంత్రులను, ఎమ్మెల్యేలను అడుగుతున్నారట. మరోవైపు పీసీసీ పదవికి కూడా ఆశావహుల సంఖ్య పెరిపోయింది. లోక్ సభ ఎన్నికల అనంతరం రేవంత్ రెడ్డి పూర్తిగా సీఎం బాధ్యతలు తీసుకుంటారని, ఆయన స్థానంలో మరొకరిని పీసీసీ అధ్యక్షుడిగా నియమిస్తామని కాంగ్రెస్ అధిష్టానం గతంలోనే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ పదవిని దక్కించుకోవడం కోసం నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. పీసీసీ రేసులో ప్రధానంగా మధు యాష్కీ గౌడ్, అద్దంకి దయాకర్, సంపత్ కుమార్, జగ్గారెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, రాజా గోపాల్ రెడ్డి ఉన్నారు.

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మార్వో కు గంగాధర బీజేపీ నాయకుల వినతిపత్రం

చొప్పదండి ని.వ మే 21: రైతులు పడుతున్న ఇబ్బందులపై రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బిజెపి నాయకులు సోమవారం గంగాధర ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని ఈ సందర్భంగా బీజేపీ చొప్పదండి నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందడానికి నిరసనగా గంగాధర ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. యాసంగి సీజన్ వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైనందున 2 నెలలు పూర్తి అవుతున్న వడ్ల కొనుగోలు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అకాల వర్షాల వలన వడ్లు కొనుగోలు ఆలస్యం కావడం వలన రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోలేక వడ్ల కొనుగోలు కేంద్రాలలోనే మొలకలు ఎత్తే పరిస్థితి వచ్చిందని అన్నారు. క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించాలని ఇతర పంటలకు సైతం బోనస్ అందించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ రైతు భరోసా కింద రైతులతోపాటు కౌలు రైతులుకు ఎకరాకు రూ. 15 వేలు, భూమి లేని వ్యవసాయ కూలీలలకు రూ. 12 వేలు ఇవ్వాలని రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీని తక్షణవే అమలు చేయాలని మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకానక్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు కమిషన్ ను ఏర్పాటు చేయాలని సమగ్ర పంటల బీమాన అమలు చేసి రైతులతోపాటు రైతు కూలీలు, భూమిలేని రైతులకు సైతం బీమా పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు.కొత్త సాగు విధానంతోపాటు పంటల సమగ్ర ప్రణాళికను విడుదల చేయాలని గంగాధర మండల బిజెపి శాఖ ద్వారా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ మండల ప్రధాన కార్యదర్శులు పంజాల ప్రశాంత్ గౌడ్,రేండ్ల శ్రీనివాస్ మండల ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు, సామల మహిపాల్,మండల అధికార ప్రతినిధి సర్వ శ్రీనివాస్, మండల దళిత మోర్చా అధ్యక్షులు తాళ్ల రాజశేఖర,కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు కట్ల శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు జారతకొండ మహేష్, పెరుక శంకర్,మండల గౌడ సెల్ అధ్యక్షులు పరశురాములు గౌడ్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల ఎదురుచూపులు

నిజామాబాద్, మే 21: పంటలు సాగు చేసిన రైతులను.. దంచి కొడుతున్న వానలు నట్టేట ముంచాయి. నోటి కాడి బుక్క నీటిపాలడంతో దిగులుతో తలలు పట్టుకున్నారు. మరోవైపు తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు. అకాల వర్ష బీభత్సంతో వరి పంటకు ఊహించని విధంగా నష్టం వాటిల్లింది. వరంగల్, ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వరి పంట మొత్తం వర్షార్పణమైంది. ఇప్పటికే కోతలు పూర్తయి అమ్మకం కోసం చాలా ప్రాంతాల్లో ధాన్యం ఆరబోసుకొని అమ్ముకోవడానికి ఎదురుచూస్తున్నారు. వానల నుంచి పంటను కాపాడుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి ఉంది. అయితే ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మరోవైపు సిరిసిల్ల జిల్లా వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని వేములవాడ అర్బన్ మండలం అనుపురం ప్రధాన రహదారిపై రైతుల ఆందోళనకు దిగారు. వర్షానికి ధాన్యం తడిసి ముద్దయిందని.. 15 రోజులు గడుస్తున్నా లారీలు రావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు లారీలను పంపించాలని రైతులు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే రైతులు ఇబ్బంది పడుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత వారం ఒక రోజు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు పిలుపు కూడా ఇచ్చాయి. ఈ నేపథ్యంలో రైతుల పంటనష్టంపై అంచనా వేసే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కేవలం ఒక ప్రాంతంలోనే కాకుండా చాల జిల్లాల్లో తడిసిన ధాన్యంతో రైతులు తీవ్ర ఆందోళన ఎదుర్కొంటున్నారు. తమ సమస్యను సత్వరమే పరిష్కరించాలని తమ గోడు విలపించుకుంటు న్నారు

# తల్లిదండ్రులు ఓటేస్తే పిల్లలకు 10 మార్కులు

లక్నో: ఎన్నికల్లో గెలవడం కోసం అభ్యర్థులు ప్రజలకు వరాలు గుప్పిస్తారు. తాయిలాలు ఇస్తారు. ఇది సాధారణం. కానీ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కూడా ఇప్పుడు అనేక సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికల సంఘంలో కలిసి పోలింగ్ శాతం పెంచడానికి ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిర్యానీ ఫ్రీ, ఆస్పత్రుల్లో ఓపీ ఫ్రీ, ఫ్లైట్ టికెట్ చార్జీల్లో రాయితీ, సినిమా టికెట్లలో డిస్కౌంట్ వంటి ఆఫర్లు ప్రకటించాయి. తాజాగా యూపీలోని ఓ స్కూల్ యాజమాన్యం తమ పాఠశాలలో చదివిలే పిల్లల తల్లిదండ్రులు ఓటు వేస్తే.. పిల్లలకు 10 మార్కులు అదనంగా ఇస్తామని ప్రకటించింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 543 స్థానాలకు 7 దశల్లో ఎన్నికలు నిర్వహిస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నాలుగు విడతల్లో పోలింగ్ పూర్తయింది. మొదటి మూడు విడతల్లో 60 శాతం లోపే పోలింగ్ నమోదైంది. నాలుగో విడతలో కాస్త పెరిగింది. మే 21న ఐదో విడత పోలింగ్ జరుగనుంది. ఈ నేపథ్యంలో యూపీ రాజధాని లక్నోలోని స్కూళ్లు ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. తమ స్కూళ్లలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఓటే వేస్తే విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 మార్కులు అదనంగా వేస్తామని సెయింట్ జోసెఫ్ విద్యా సంస్థల యాజమాన్యం ప్రకటించింది. అలాగే తమ స్కూళ్లలో పనిచేసే సిబ్బంది ఓటువేస్తే వారికి ఒక రోజు వేతనం అదనంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. మే 21న యూపీలో ఎన్నికలు జరుగనున్నాయి.ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటు వేయడం ద్వారా మంచి నేతను ఎన్నుకునే అవకాశం ఉంటుందని స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇప్పటి వరకు జరిగిన పోలింగ్ 50 శాతం, 60 శాతం నమోదైన నేపథ్యంలో ఐదో విడతలో పోలింగ్ పెంచేందుకు ఈ ఆఫ్ ప్రకటించినట్లు తెలిపింది. ప్రజాస్వామ్య పరిరక్షణకు పౌరులంతా ఓటు వేయాలని కోరింది.

## ఈనెల 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష

జగిత్యాల: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా డిప్లమా కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే (పాలీసెట్–2024) ఎంట్రన్స్ పరీక్షను ఈనెల 24న నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్స్, పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసినట్లు అందులో సుమారుగా 2,000 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఓఎంఆర్ విధానంలో జరిగే ఈ పరీక్షకు బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే వాడాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పిసీసీ రేసు...!

## ఆశల పల్లకిలో పలువురు నేతలు

హైదరాబాద్: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. ఆ తరువాత తెలంగాణ పీసీసీ చీఫ్ మార్పు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కేంద్రంలో అధికార పీఠం ఎవరికి దక్కనుందో జూన్ 4న తేలనుంది. ఆ తర్వాత కాంగ్రెస్ హై కమాండ్ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసే విషయంలో దృష్టి సారిస్తుందని నేతలు చెబుతున్నారు. పీసీసీ చీఫ్ గా జూన్ 26, 2021 లో రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. అప్పటి నుండి రేవంత్ రెడ్డి సారధ్యంలో శాసన సభ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొంది. జీరోగా ఉన్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తేవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతమ య్యారు. వెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో రేవంత్ సారధ్యం లోనే మళ్లీ సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగింది. ఆయా సర్వేలు చెప్పినట్లు రాష్ట్రంలో మెజార్టీ ఎంపీ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకుంటుందన్న నమ్మకంలో హస్తం నేతలు ఉన్నారు. సారధ్య బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి తనదైన దూకుడుతో రేవంత్ రాజకీయాలు సాగించారు. వ్యూహాత్మకంగా బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపే ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికల్లోను మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని కాంగ్రెస్ అగ్రనాయ కత్వం నమ్మకంతో ఉంది. ఇక రాష్ట్ర పాలనా వ్యవహారాలపై రేవంత్ పూర్తి స్థాయి దృష్టి కేంద్రీకరించేలా, వెసులుబాటు కల్పించేందుకు గాను టీపీసీసీ బాధ్యతలను వేరొకరికి అప్పగిస్తారని ప్రచారం సాగుతోంది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అధిష్టానంతో దగ్గర సంబంధం ఉన్న నేతలను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రితో కలుపుకుని రాష్ట్ర క్యాబినెట్ సంఖ్య 18 ఉండాలి. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సహా 12 మంది క్యాబినెట్లో ఉన్నారు. మిగిలిన ఆరు ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటికే దీని మీద అధిష్టానానికి ఓ క్లారిటీ ఉందని, సామజిక వర్గాలవారీగా, జిల్లాల వారీగా ప్రాతినిధ్యం ఇచ్చే రీతిలో మిగిలిన ఆరు స్థానాలను భర్తీ చేస్తారని కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ తంతు ముగియగానే.. పీసీసీ సారధ్య బాధ్యతలను రేవంత్ రెడ్డి నుంచి తప్పించి పూర్తిగా పాలనపై దృష్టి సారించేలా వెసులుబాటు కల్పిస్తారని చెబుతున్నారు.కొత్త పీసీసీ చీఫ్ గా సీనియర్ నేతకు అవకాశం దక్కుతుందంటున్నారు. ఈక్రమంలో ఇప్పటికే ఆయా సామాజిక వర్గాల నుంచి కీలక నేతలు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలను కలిసినప్పుడల్లా తమ సీనియారిటీనీ, పార్టీ సేవలను, అధిష్టానం పట్ల తమ విధేయతను ప్రకటిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే పీసీసీ చీఫ్ రేసులో మంత్రి భట్టి విక్రమార్క సహా, ప్రస్తుత పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్, మాజీ ఎమ్మెల్యే సంపత్, మధుయాష్కీ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్ వంటి నేతలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే అధిష్టానం ఎవరికి అభయహస్తం ఇస్తుందో మాత్రం వేచి చూడాల్సిందే. పీసీసీ చీఫ్ గా రేవంత్ రెడ్డి వందకు వంద శాతం సక్సెస్ కావడంతో ఆ తర్వాత పగ్గాలు స్వీకరించే నేత కుడా ఆ మేరకు సామర్థ్యంగల వ్యక్తే ఉండాలన్నది అధిష్టానం యోచనగా పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. అంతే కాకుండా గాంధీ కుటుంబం పట్ల విధేయత తప్పనిసరి అర్హతగా కాంగ్రెస్ చరిత్ర తెలిసిన వారు ఎవరయినా చెబుతారు. అంతే కాకుండా.. ఏ సామాజిక వర్గానికి ఈ దఫా అవకాశం ఇస్తారా అన్నది కూడా పార్టీ లో ఉత్కంఠకు తెరలేపుతోంది. పీసీ చీఫ్ గా ఎస్సీ సామాజిక వర్గం నుండి అవకాశం ఇస్తారా.. లేక బీసీల నుండి అవకాశం ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. లేదంటే... ఓసీల నుండి అంటే రెడ్డి సామాజిక వర్గానికే మళ్లీ ఆ పీఠం దక్కుతుందా అన్న అంశంపైన పార్టీలో చర్చలు సాగుతున్నాయి. ఏది ఏమైనా... వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేసే కార్యచరణలో భాగంగానే పీసీసీ పీఠం సమర్థుడైన వ్యక్తికి దక్కుతుందని, ఇప్పటికే అన్ని రకాలుగా పార్టీ హైకమాండ్ ఈ విషయంలో తనకు కావాల్సిన సమాచారం సేకరించిందని హస్తం నేతలు చెబుతున్నారు. అయితే సీఎం రేవంత్ రెడ్డి ఎవరికి ఓటు వేస్తారా అన్న విషయం పైన చర్చలు సాగుతున్నాయి. అటు ప్రభుత్వం ? ఇటు పార్టీ సమన్వయంతో నడవాలంటే.. రేవంత్ రెడ్డికి సహకరించే వ్యక్తే పీసీసీ చీఫ్ గా ఉండవచ్చని.. ఈ అంశం కూడా పీసీసీ చీఫ్ ఎంపికలో ప్రధాంగా మారవచ్చన్న ఉహాగానాలు వెలువడుతున్నాయి.

అటు సోనియా గాంధీ సహా, రాహుల్, ప్రియాంకలతో రేవంత్ కున్న సంబంధాల దృష్టా ఈ ఎంపికలో రేవంత్ పాత్ర ప్రముఖంగా ఉండవచ్చని చెబుతున్నారు. ఏది ఏమైనా పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత పీసీసీ చీఫ్ మారడం ఖాయమని... స్థానిక సంస్థల ఎన్నికలకు కొత్త సారథి నేతృత్వంలోనే తెలంగాణ కాంగ్రెస్ వెళ్లనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఈ కారణంగా ఇప్పటి నుండే... పార్టీ అగ్రనేతల కనుసన్నల్లో పడేందుకు ఆశావాహులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను పార్టీ ముఖ్య పదవిని దక్కించుకునేలా వ్యూహాలు సిద్దం చేసుకుంటున్నారు.

# ఎన్నికలను వదలని ఆ నలుగురు....!

కరీంనగర్, నిజామాబాద్: అధికారమనేది ఒక మత్తు లాంటిది. దానికి అలవాటు పడ్డవారు దూరంగా జరగలేరు. ఏదో ఒక రూపంలో అధికారాన్ని దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు.. పైగా మన సమాజం అధికారంలో ఉన్న నాయకులకే విలువ ఇస్తుంది. ఒకవేళ అధికారానికి దూరంగా ఉంటే ఆ నాయకులను సమాజం కూడా దూరం పెడుతుంది. ఇక కార్యకర్తల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బెల్లం ఉన్నప్పుడే ఈగలు వాలినట్టు.. అధికారం ఉన్నప్పుడే కార్యకర్తలు, నాయకులు, ఇతర అధికారులు చుట్టూ ఉంటారు. అదే కోల్పోతే దూరం జరుగుతారు. అధికారం పోతే దాని పర్యవసనాలు ఎలా ఉంటాయో నాయకులు తెలుసు కాబట్టి.. దాన్ని కాపాడుకునేందుకు రకరకాల జిమ్మిక్కులు చేస్తుంటారు. తెలంగాణ రాష్ట్రంలో సరిగ్గా ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి.. అయితే ఈ రెండు ఎన్నికల్లో కొంతమంది ప్రజాప్రతినిధులు పోటీ చేశారు. ఇంతకీ వారు ఎందుకు పోటీ చేశారు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వారి పరిస్థితి ఏమిటి.. ఒకసారి పరిశీలిస్తే..

**ఈటల రాజేందర్**

భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి వచ్చిన తర్వాత ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. హుజురాబాద్ స్థానం నుంచి ఉప ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ తో పాటు మాజీ సీఎం కేసీఆర్ పై గజ్వేల్ స్థానంలో పోటీ చేశారు. అటు గజ్వేల్ తో పాటు ఇటు హుజురాబాద్ లోనూ ఈటల రాజేందర్ ఓడిపోయారు. దీంతో తన రాజకీయ భవితవ్యాన్ని కాపాడుకునేందుకు దేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజ్ గిరి నుంచి పోటీ చేస్తున్నారు. ఆయనకు ప్రత్యర్థులుగా భారత రాష్ట్ర సమితి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి సునీతా మహేందర్ రెడ్డి పోటీ చేశారు. అయితే ఈ పోటీలో తాను విజయం సాధిస్తానని ఈటల రాజేందర్ ధైర్యంగా ఉన్నారు.

**బండి సంజయ్..**

బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పై అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఆ తర్వాత ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ స్థానం నుంచి పోటీ చేసినప్పటికీ ఓడిపోయారు. ఈసారి కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి మళ్లీ పోటీ చేశారు. 2019 ఎన్నికల్లో ప్రత్యర్థిగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ భారత రాష్ట్ర సమితి నుంచి పోటీ చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి వెలిచాల రాజేందర్ రావు కూడా పోటీ చేశారు. గత ఎన్నికల్లో ద్విముఖ పోరు ఉంటే.. ఈసారి త్రిముఖ పోరు ఉంది. అయితే ఈ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని బండి సంజయ్ గట్టి నమ్మకంతో ఉన్నారు.

**ధర్మపురి అరవింద్**

నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న ధర్మపురి అరవింద్.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల స్థానం నుంచి పోటీ చేశారు. అయితే ఆ స్థానంలో అరవింద్ ఓడిపోయారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ధర్మపురి అరవింద్ మళ్లీ నిజామాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ధర్మపురి అరవింద్ కు ప్రత్యర్థిగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పోటీలో ఉన్నారు . అయితే ఈ ఎన్నికల్లో అటు జీవన్ రెడ్డి, ఇటు అరవింద్ తమ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**జీవన్ రెడ్డి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జీవన్ రెడ్డి సుదీర్ఘమైన అనుభవం ఉన్న రాజకీయ నేత. జగిత్యాల అసెంబ్లీ స్థానంలో పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థానం నుంచి ఓడిపోవడంతో .. ఎమ్మెల్సీగా పోటీ చేశారు . ఆ ఎన్నికల్లో జీవన్ రెడ్డి విజయం సాధించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల అసెంబ్లీ స్థానం నుంచి జీవన్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఆయన నిజామాబాద్ స్థానం నుంచి పార్లమెంటు సభ్యుడిగా పోటీ చేశారు. అయితే ఈ స్థానంలో తాను విజయం సాధిస్తానని జీవన్ రెడ్డి చెబుతున్నారు. జీవన్ రెడ్డికి ప్రత్యర్థిగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఉన్నారు. వీరిద్దరి మధ్య పోటీ హోరాహోరీగా జరిగిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**కొప్పుల ఈశ్వర్**

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రిగాకొప్పుల ఈశ్వర్ పని చేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఈ క్రమంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుంచి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.. సింగరేణి ఓట్లు అధికంగా ఉండే పెద్దపల్లి నియోజక వర్గంలో ఈసారి కచ్చితంగా తన గెలుస్తానని ఈశ్వర్ చెబుతున్నారు. మరోవైపు ఈశ్వర్ కు పోటీగా గడ్డం వంశీకృష్ణ ఉన్నారు. వంశీకృష్ణ గడ్డం వివేక్ కుమారుడు.. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయ కుడు దివంగత వెంకటస్వామి అలియాస్ కాకా కు మనవడు. అయితే ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని వంశీకృష్ణ చెబుతున్నారు.

# 2028 కోసం బీజేపీ వ్యూహాత్మక అడుగులు

హైదరాబాద్, : తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు అన్ని పార్టీలకు అత్యంత కీలకంగా మారాయి. ఎందుకంటే లోక్సభ ఎన్నికల ఫలితాల ప్రభావం ప్రభుత్వ మనుగడపై ఉంటుందన్న చర్చ ఎక్కువగా ఉండటమే. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఎక్కవ సీట్లు వస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఏ మాత్రం సహించని బీఆర్ఎస్ చీఫ్ భావిస్తున్నారు. ఇదే విషయాన్ని చాలా సార్లు చెప్పారు. బీఆర్ఎస్ తరపున బీజేపీకి ఈ విషయంలో సాయం చేశారన్న గుసగుసలు కూడా గట్టిగానే వినిపిస్తున్నాయి. కొన్ని స్థానాల్లో బలహీన అభ్యర్థులను పెట్టడం.. కొన్ని స్థానాల్లో పెద్దగా ప్రచారం చేయకపోవడం వంటి వ్యూహాల ద్వారా బీజేపీకి మేలు చేశారని అంటున్నారు. కానీ ఇది బీజేపీతో ఒప్పందం చేసుకుని చేసింది కాదని .. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సొంత రాజకీయమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. ఎందుకంటే.. రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేయడం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించే వారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పరిమితంగా సీట్లు వస్తాయని.. ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరిస్తున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్ గా సపోర్టు చేశారని. ఫలితంగా కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోరాటం లోక్ సభ ఎన్నికల్లో జరిగిందని అంటున్నారు. కాంగ్రెస్ కన్నా బీజేపీకి ఒక్క సీటు ఎక్కువగా వస్తే అసలు కథ ప్రారంభమవుతుం దని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ భావిస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ ప్లాన్ ప్రకారం.. బీజేపీ ఎక్కువ సీట్లు సాధిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసి.. బీఆర్ఎస్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కేసీఆర్ అనుకుంటున్నారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కూడా ఆకర్షించాలి. అలా చేసినా బీఆర్ఎస్ సాయంతోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటంది. చెడ్డ పేరు అంతా బీజేపీకి వస్తుంది. కానీ అధికారంలో బీఆర్ఎస్ కు భాగస్వామ్యం లభిస్తుంది. కేసీఆర్ ఇదే ఆలోచించారని అంటున్నారు. కానీ బీజేపీ ఈ విషయంలో అంత తేలికగా కేసీఆర్ ట్రాప్ లో పడే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కన్నా ఎక్కువ సీట్లు వస్తే తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే ప్రయత్నం బీజేపీ చేస్తుందని.. ఉన్న పళంగా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూలగొట్టేసి.. ఆ పార్టీతో కలిసి అధికారం చేపట్టాలని అనుకోకపోవచ్చనని చెబుతున్నారు. బీజేపీ ప్రథమంగా బీఆర్ఎస్ పైనే దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. కిషన్ రెడ్డి కూడా అదే చెబుతున్నారు . వచ్చే ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఉనికి ఉండదని అంటున్నారు. ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ కనీస బలం చూపించలేకపోతే ముఖ్యంగా గట్టి ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్ఎస్ బలహీన పడుతుంది. క్రమంగా బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి చేరుతుంది బీజేపీ. తాము బలపడేందుకు అయినా.. బీఆర్ఎస్ పార్టీని బలహీనం చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్న పరిస్థితి ఉన్నట్లుగా తెచ్చేందుకు ప్రధానంగా కొంత కాలం అయినా కాంగ్రెస్ ప్రభుత్వం జోలికి వచ్చేందుకు బీజేపీ సిద్ధపడదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల కారణంగా ఇవాళ కాకపోతే రేపైనా ప్రజలు ప్రభుత్వంపై తిరుగబడతారన్న భావన బీజేపీలో ఉంది. ఎంత అసంతృప్తి చెందితే బీజేపీకి అంత మేలు జరుగుతుంది. ఇంత కాలం అన్ని పార్టీలకు చాన్సిచ్చారు.. బీజేపీకి ఒక్క చాన్స్ ఇవ్వమని అడగితే.. ప్రజలు స్పందించే అవకాశం ఉంది. అందుకే పార్లమెంట్ ఎన్నికల తర్వాత అందరూ ఊహించుకుంటున్నట్లుగా బీజేపీకి అత్యధిక సీట్లు వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఢోకా ఉందు. కానీ బీఆర్ఎస్ కు మాత్రం బీజేపీ నుంచి పెను సవాళు ఎదురు కానున్నాయి.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 16 ఫిర్యాదులు స్వీకరణ. ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10.00 గంటల నుండి 3.00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 16 ఫిర్యాదులు, స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ, బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నా మన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

జయశంకర్ భూపాలపల్లి, క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని జిల్లా యువజన మరియు క్రీడల శాఖఅధికారి రఘు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు పరిశీలించి క్రీడా కారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు రకాల క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు యువత సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సమ్మర్ కోచింగ్ క్యాంపులలో శిక్షణ పొంది రాష్ట్ర ,జాతీయ స్థాయిలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కే లో ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాస్, తైక్వాండో డిస్టిక్ కోచ్ కె దిలీప్ కుమార్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# టీచర్లపై లాఠీ చార్జీని ఖండిస్తున్నాం

దేవరకొండ: మాజీ మంత్రి హరీశ్ రావు సోమవారం నాడు దేవరకొండలో మీడియా సమావేశం నిర్వహించార. హరీష్ రావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో బడిపంతుళ్లపై లాఠీ చార్జీలు.. బడుగు జీవులకు జూటా హామీలు. గతంలో ఉపాధ్యాయులపై లాఠీ చార్జీలు జరిపిన దాఖలా లేదు. విధినిర్వహణలో ఉన్న ఉపాధ్యాయులపై లాఠీ జరపడాన్ని బీఆర్ఎస్ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ ప్రభుత్వ నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయాలను అందర్నీ మోసం చేసింది.విద్యార్థులకు వందరోజుల్లోపల 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని చెప్పి ఏ ఒక్క విద్యార్థికీ కార్డు ఇవ్వలేదు. అమ్మాయిలకు ఉచిత స్కూటీ ఇస్తామన్నారు. ఒక్కరికీ ఇవ్వలేదు. నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు ఇస్తామని చెప్పి ఆరునెలలైనా ఇవ్వలేదు. దీనిపై అసెంబ్లీలో మేం ప్రశ్నిస్తే అలాంటి హామీనే ఇవ్వలేదని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. భృతి ఇవ్వకపోవడం ఒక మోసమైతే హామీ ఇవ్వలేదని చెప్పడం మరో మోసమని అన్నారు. అధికారంలోకి రాగానే ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న మూడు డీఏలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగో డీఏ కూడా పెండింగులో ఉంది. రిటైరైన ఉద్యోగులకు పింఛన్ బెనిఫిట్లను రెండు మూడు నెలలుగా ఆపేశారు. రేవంత్ మార్చిలో క్యాబినెట్ మీటింగ్ పెట్టి డీఏ విడుదల చేస్తామని మోసం చేశారు.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు, నిరుద్యోగులు ప్రశ్నించే గొంతు అయిన రాకేశ్ రెడ్డి గెలిపించండని అన్నారు.

# రైతులు దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా సలహాలు వినండి సూచనలు పాటించండి

కమాన్ పూర్: రైతులు దృశ్యశవణ మాధ్యమం ద్వారా శాస్త్రవేత్తలు చెప్పే సలహాలు సూచనలు పాటించాలని కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు.గుండారం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రైతులకు పంటలపై అవగాహన మరియు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇందులో విత్తన మేల జరుగు స్థలాలు నూతన వరి వంగడాల లభ్యత గురించి తెలపడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాబోవు వర్షాకాలం లో వివిధ వరి వంగడాలు - నాణ్యమైన సన్నపు విత్తన వడ్లు ప్రాముఖ్యత- వాటి కాల పరిమితి వివరాలు మరియు యూనివర్సిటీ ద్వారా నూతనంగా విడుదలైన అణువైన రకాలు గూర్చి చర్చ ఉంటుందని పేర్కొన్నారు..వరి పంట కోత ఆనంతరం వరి కొయ్య లను కాల్చి వేయకుండా భూమిలో కలియ దున్నడం వల్ల కలిగేటువంటి లాభాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ వింగ్ వారు రూపొందించిన వీడియోను ప్రసారం చేస్తారు. .అనంతరం వరి కొయ్యలను భూమిలో కలియ దున్నడం వల్ల కలిగే లాభాలను శాస్త్రవేత్తలు వివరించనున్నారు. పైన అవగాహన కార్యక్రమం కలదు. రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో హాజరుకావాలని కోరారు.

# ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తాం

ఖమ్మం: ఖమ్మం రూరల్ మండల పర్యటన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.మంత్రి మాట్లాడుతూ మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచినా. తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం. ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం. గ్రామంలో ఉన్న పాఠశాల,రోడ్లు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తాం. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తాం. పాలేరు నియోజకవర్గం నా సొంత ఇల్లు. ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయి. అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తా. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత నాది. భవిష్యత్ లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా నాకు తెలియచేయండి. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకు గా పనిచేస్తానని అన్నారు.

# అకాల వర్షానికి తడిసిన వడ్లను యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చేయాలి

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ను బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సందర్శించి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రలలో నిల్వ ఉన్న వడ్ల ను ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రతిపదికన కొనుగోలు చేయాలనీ,పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు, రానున్న రోజుల్లో మరిన్ని వర్షలు కురిసే అవకాశం ఉండటం వలన వడ్ల కొనుగోలు కేంద్రలలో ఉన్న వడ్ల ను వెంటనే కొనుగోలు చేయాలి,గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వాలని,వడ్లకి ఇచ్చే ధరను గ్రేడ్ సిస్టమ్ లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు....

# ప్లే ఆఫ్ బెర్తులు ఖాయం

హైదరాబాద్, మే 21: ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్ బెర్తులు ఖాయమైయ్యాయి. ఇక టైటిల్ కోసం జరిగే అసలు పోరుకు నాలుగు జట్లే మిగిలాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ నాలుగు జట్ల మధ్య పోరు అభిమానులకు అసలైన కిక్‌ను అందించనుంది. చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఘన విజయం సాధించి పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి ఎగబాకింది. మరోవైపు రాజస్థాన్ రాయల్స్-కోల్‌కత్తా జట్ల మధ్య మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండా రద్దు కావడంతో రాజస్థాన్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. ఇక మే 21 నుంచి నాకౌట్ మ్యాచ్‌లకు తెరలేవనుంది. మే 21న అహ్మదాబాద్ వేదికగా జరగనున్న తొలి క్వాలిఫియర్... మే 22న ఎలిమినేటర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మంగళవారం క్వాలిఫైయర్ 1 మ్యాచ్... అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగనుంది. ఈ తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్ రైడర్స్- సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుతుంది. అనంతరం మే 22వ తేదీ బుధవారం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలోనే రాజస్థాన్ రాయల్స్ జట్టుతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఆ మ్యాచ్‌లో ఓడిన జట్టు ఇంటిముఖం పడుతుంది. ఇందులో గెలిచిన జట్టు... క్వాలిఫయర్ వన్‌లో ఓడిన జట్టుతో అమీతుమీ తేల్చుకోనుంది. కోల్ కతా నైట్ రైడర్స్ లేదంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఏదో ఒక జట్టు రాయల్ ఛాలెంజర్స్ లేదంటే రాజస్థాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ చేరుతుంది. క్వాలిఫైయర్ 1 గెలిచిన జట్టుతో మే 26వ తేదీన చెన్నైలోని చిదంబరం స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. కోల్‌కత్తాపై నెగ్గి పాయింట్స్ టేబుల్ లో రెండో స్థానంలో నిలవాలనుకున్న రాజస్థాన్ ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. మ్యాచ్ రద్దుతో కేకేఆర్, రాజస్థాన్ కు చెరో పాయింట్ లభించింది. సన్‌రైజర్స్, రాజస్థాన్ 17 పాయింట్లతో ఉండగా, మెరుగైన రన్ రేట్ కలిగిన హైదరాబాద్ టీమ్ రెండో స్థానానికి చేరి క్వాలిఫయర్ 1కు అర్హత సాధించినట్లయింది. ఐపీఎల్ సీజన్ 17 లీగ్ స్టేజీలో కోల్‌కతా నెంబర్ 1గా నిలిచింది. అహ్మదాబాద్ వేదికగా కోల్‌కతా, హైదరాబాద్ జట్ల మే 21న మధ్య క్వాలిఫయర్-1 జరగనుంది. నెగ్గిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరగా.. ఓడిన జట్టు బుధవారం ఆర్సీబీ, రాజస్థాన్‌ల మధ్య జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్ విజేతతో క్వాలిఫయర్ 2 మ్యాచ్‌లో తలపడనుంది.

# నాకు క్రికెట్ ఎంతో ఇచ్చింది.. ఎంతోకొంత తిరిగి ఇవ్వాలి : హర్భజన్ సింగ్



హైదరాబాద్ : భవిష్యత్తులో టీమిండియా క్రికెట్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని మాజీ క్రికెటర్, స్టార్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ హింట్ ఇచ్చారు. ఒకవేళ తనకు 'మెన్ ఇన్ బ్లూ'కు కోచింగ్ ఇచ్చే అవకాశం వస్తే.. తనకు ఎంతో ఇచ్చిన క్రికెట్‌కు, ఎంతోకొంత తిరిగి ఇచ్చే అవకాశం దొరుకుతుందన్నారు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) పురుషుల జాతీయ జట్టు ప్రధాన కోచ్ పదవికి దరఖాస్తులను ఆహ్వానించిన వారం తర్వాత హర్భజన్ ప్రకటన రావడం గమనార్హం. ఇక ప్రస్తుతం టీమిండియా కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రావిడ్ పదవీకాలం 2024 టీ20 వరల్డ్‌కప్‌తో ముగుస్తుంది. అంటే జూన్ చివరి నాటికి ద్రావిడ్ కోచ్‌గా వైదొలుగుతారు. అందుకే కొత్త కోచ్ కోసం బీసీసీఐ తాజాగా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. దరఖాస్తుకు ఆఖరి గడువు మే 27 సాయంత్రం 6 గంటల వరకు ఉంది. కాగా, కొత్త కోచ్ పదవీ కాలం ఈ ఏడాది జులై 1 నుండి ప్రారంభమై 2027 డిసెంబర్ 31తో ముగుస్తుందని బీసీసీఐ తన ప్రకటనలో పేర్కొంది. అంటే టీమిండియాకు- కొత్తగా కోచ్ పదవికి ఎంపికయిన వ్యక్తి 2027 వన్డే ప్రపంచకప్ వరకు భారత జట్టుకు ప్రధాన కోచ్‌గా కొనసాగుతాడు. ఈ నేపథ్యంలో భారత జట్టుకు కోచింగ్ ఇవ్వడం గురించి ఏఎన్ఐతో హర్భజన్ మాట్లాడుతూ.. "నేను దరఖాస్తు చేస్తానో లేదో నాకు తెలియదు. కానీ, టీమిండియాకు కోచింగ్ అనేది మ్యాన్ మేనేజ్‌మెంట్. భారత ఆటగాళ్లకు క్రికెట్ గురించి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం లేదు. క్రికెట్ వారికి బాగా తెలుసు. వారికి మార్గదర్శకత్వంగా ఉంటే చాలు. నాకు క్రికెట్ ఎంతో ఇచ్చింది. కోచ్ రూపంలో ఎంతోకొంత తిరిగి ఇచ్చే అవకాశం వస్తే సంతోషిస్తా" అని భజ్జీ చెప్పుకొచ్చాడు. ఇదిలాఉంటే.. టీమిండియాకు హెడ్‌కోచ్ రేసులో గౌతం గంభీర్, స్టీఫెన్ ఫ్లెమింగ్, జస్టిన్ లాంగర్, పాంటింగ్, నెహ్రా, జయవర్దనే ఉన్నారని వార్తలు వస్తున్నాయి.

# 12th Fail సినిమా చూసి చాలా ఏడ్చేశా: రింకూ సింగ్

న్యూఢిల్లీ: టీమిండియాకు క్రికెట్ ట్రోఫీని అందివ్వడమే తన లక్ష్యమని కేకేఆర్ ప్లేయర్ రింకూ సింగ్ తెలిపారు. తన స్వంత చేతులతో ట్రోఫీని ఎత్తుకోవాలన్న ఆశ ఉన్నట్లు అతను పేర్కొనాడు.

ఐపీఎల్ వెబ్‌సైట్‌లో రింకూకు చెందిన ఇంటర్వ్యూ వీడియోను అప్‌లోడ్ చేశారు. టీ20 వరల్డ్‌కప్ రిజర్వ్ ఆటగాళ్ల లిస్టులో ఉన్న రింకూ సింగ్.. టీమిండియా జట్టుతో అమెరికా వెళ్లనున్నాడు. అయితే తాజాగా జరుగుతున్న ఐపీఎల్‌లో మాత్రం ఈసారి రింకూ నిరాశపరిచాడు. గత సీజన్‌లో 59 సగటుతో 474 రన్స్ స్కోర్ చేశాడు. ఈసారి మాత్రం అతను ఇప్పటి వరకు 11 ఇన్నింగ్స్‌లో కేవలం 168 రన్స్ మాత్రమే చేశాడు. లోయర్ ఆర్డర్‌లో ఆడడం వల్ల ఈసారి రింకూ తన బ్యాటింగ్ సత్తా చాటలేకపోయాడు. పర్ఫార్మెన్స్ తగ్గినా.. తనలో మాత్రం ఆత్మవిశ్వాసం తగ్గలేదని రింకూ తన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. ఇటీవల ఇండియా తరపున ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో రింకూ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. 15 మ్యాచుల్లో అతను 356 రన్స్ చేశాడు. క్రికెట్ ఆడుతున్న నాటి నుంచి జూనియర్ స్థాయిలో కొన్ని ట్రోఫీలు గెలిచానని, కానీ సీనియర్ లెవల్‌లో ట్రోఫీలు గెలవలేదన్నాడు. వరల్డ్‌కప్‌కు వెళ్తున్నానని, వరల్డ్ కప్ ట్రోఫీని అందుకోవాలని ఆశగా ఉందని, తాము గెలుస్తామన్న నమ్మకం ఉందన్నాడు. దేశం కోసం పెద్ద ట్రోఫీని గెలిచి, దాన్ని చేతుల్లో పట్టుకోవడం తన లక్ష్యమని రింకూ తెలిపాడు. బ్యాడ్ టైం నడుస్తోందన్న దానిపై రింకూ సమాధానం ఇస్తూ.. కాళ్లు, చేతులు లేనివాళ్లకు టైం బాగుండదని, కానీ తనకు ఉన్నాయని, తన టైం బాగానే ఉందని రింకూ రిప్లై ఇచ్చాడు. గత సీజన్‌లో యశ్ దయాల్ బౌలింగ్‌లో వరుసగా అయిదు సిక్సర్లు కొట్టన విషయాన్ని గుర్తు చేస్తూ.. ఆ ఇన్నింగ్స్ తన విలువను పెంచేసిందన్నాడు. ఇంకా బ్యాటింగ్ చేయాలన్న ఆశ కలుగుతోందని, వచ్చే గేమ్‌లో బాగా ఆడుతానని తనకు తాను చెప్పుకుంటానని, తీవ్రంగా శ్రమిస్తున్నాని, ఆ 5 సిక్సులు తర్వాత తన లైఫ్ మారిందని, తనకు యాడ్స్ రావడం



మొదలైందని, ప్రజలు గుర్తించడం ప్రారంభించారని, ఇప్పుడు తాను వంటరిగా బయటకు వెళ్లడం లేదన్నాడు. ఓర్డింగ్‌లపై తన పేరును చూడడం సంతోషంగా ఉందన్నాడు. రింకూ తన పేరేనా లేక ముద్దుగా ఎవరైనా పిలుస్తారా అని కొందరు అడుగుతుంటారని, కానీ అదే తన నిజమైన పేరు అని రింకూ తెలిపాడు.

తనలో భావోద్వేగాలు ఉంటాయని రింకూ చెప్పాడు. కొన్ని సినిమాలు చూస్తే తనలో ఎవెూషన్స్ వచ్చేస్తాయన్నారు. కన్నీళ్లు ఉప్పొంగుతాయన్నారు. ఇటీవల 12th Fail సినిమా చూశానని, ఆ సినిమా తనను ఆకట్టుకుంటున్నట్లు చెప్పాడు. 12th Failచూసినప్పుడు చాలా సీన్లలో ఏడ్చేశానన్నాడు. ఎందుకంటే తాను కూడా దిగువ స్థాయి నుంచి వచ్చినట్లు చెప్పాడు.

మిడిల్ ఆర్డర్‌లో ఫినిషర్ పాత్ర గురించి ప్రస్తావిస్తూ.. అయిదు లేదా ఆరో స్థానంలో చాన్నాళ్ల నుంచి ఆడుతున్నానని, ఏం చేయాలన్న దానిపై తనకు క్లారిటీ ఉందని, ఎంత మౌనంగా ఉంటే, బంతికి అంతే స్థాయిలో రియాక్ట్ అవుతామని, అప్పుడు పని ఈజీ అవుతుందని రింకూ తెలిపాడు. ఇవాళ సన్‌రైజర్స్‌తో కీలకమైన మ్యాచ్ ఉన్న నేపథ్యంలో రింకూపైనే అందరూ ఫోకస్ పెట్టారు.

# టోక్యో మెడలిస్ట్ ఒలింపిక్ కల చెదిరే.. ప్యారిస్ వెళ్తున్న రెజ్లర్లు వీళ్లే

ప్రతిష్ఠాత్మక ప్యారిస్ ఒలింపిక్స్ లో పతకం కొల్లగొట్టాలనుకున్న భారత స్టార్ రెజ్లర్ రవి దహియా కల చెదిరింది.

మంగళవారం భారత రెజ్లింగ్ సమాఖ్య అతడికి భారీ షాకిచ్చింది. ఫైనల్ ట్రయల్స్ లేకుండానే ప్యారిస్ ఒలింపిక్స్‌కు బృందాన్ని పంపేందుకు డబ్ల్యూఎఫ్ఐ తీర్మానించింది.

దాంతో, 75 కిలోల విభాగంలో మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్న రవి దహియా షాక్‌లో ఉండిపోయాడు. రెజ్లింగ్ సమాఖ్య నిర్ణయంతో టోక్యో ఒలింపిక్స్‌లో వెండి పతకంతో మెరిసిన అతడు ఈసారి విశ్వ క్రీడలకు దూరం అవుతున్నాడు. ఫైనల్ ట్రయల్స్ లేకపోవడంతో ఒలింపిక్స్‌కు వెళ్లే రెజ్లర్ల జాబితా ఖరారైంది.

ప్యారిస్ వెళ్లోంది వీళ్లే

ప్యారిస్ ఒలింపిక్స్ పోటీలకు వెళ్తున్న రెజ్లర్లలో ఎవరెవరు ఉన్నారంటే..? వినేశ్ ఫోగట్(50 కిలోలు), అంతిమ్ పంగల్(53 కిలోలు), అన్షు మాలిక్(57 కిలోలు), నిశా దహియా(68 కేజీ), రీతికా హుడా(76 కిలోలు), అమన్ షెరావత్(57 కిలోలు)లు విశ్వ క్రీడల్లో బరిలోకి దిగనున్నారు.




ట్రయల్స్ రద్దుకు కారణమిదే..

'భారత రెజ్లర్లలో దాదాపు అందరూ ఈ మధ్యే ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించారు. వాళ్లు క్వాలిఫై అయి ఏడాది కాలేదు. అందుకని రెజ్లర్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించడం సరికాదు. ఒక్కోసారి రెజ్లర్లు ఫామ్ కోల్పోతారు. అంతేకాదు గాయపడే చాన్స్ కూడా ఉంది. అందుకనే ఫైనల్ ట్రయల్స్ నిర్వహించంలో అర్థం లేదు' అని ద్రోణాచార్య అవార్డు గ్రహీత లలిత్ కుమార్ వెల్లడించాడు. లలిత్ ప్రస్తుతం ఢిల్లీలోని ఛతర్‌సాల్ స్టేడియంలో హెడ్‌కోచ్‌గా పనిచేస్తున్నాడు.

# ఐపీఎల్ కోసం ఆ మ్యాచ్‌లకు దుమ్మా.. ఆసీస్ బోర్డుకు హ్యాట్సాఫ్

టీ20 వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌లకు ఇంకా వారం రోజులే ఉంది. ఈ మెగా టోర్నీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అన్ని జట్లు విజయంతో టోర్నీని ఆరంభించాలనే పట్టుదలతో ఉన్నాయి. అయితే.. టీ20 జట్టుకు ఎంపికైన కొందరు ఆటగాళ్లు ఐపీఎల్ కోసం భారత్‌లోనే ఉండనున్నారు. ఇప్పటికే విండీస్ బోర్డు తమ క్రికెటర్లను సఫారీ సిరీస్‌కు పక్కనపెట్టేసింది. తాజాగా ఆస్ట్రేలియా బోర్డు సైతం ఐపీఎల్ 'ప్లే ఆఫ్స్' ఆడేందుకు తమ జట్టు ప్లేయర్స్‌కు అనుమతించింది.

ఐపీఎల్ నాకౌట్ మ్యాచ్‌లు ఆడే ఆసీస్ క్రికెటర్లు పొట్టి ప్రపంచకప్ వామప్ మ్యాచ్‌లకు దూరం కానున్నారు అని హెడ్‌కోచ్ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. దాంతో, కంగారూ జట్ట హెడ్‌కోచ్ పెద్దమనసు అభిమానులు హ్యాట్సాఫ్ చెప్తున్నారు. మరోవైపు ప్లే ఆఫ్స్ వరకు తమ ఆటగాళ్లు భారత్‌లోనే ఉంటారని మాటిచ్చి తప్పిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డును కొందరు తెగ తిట్టిపోస్తున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ సారథి కమిన్స్‌పొట్టి ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైన ఆసీస్ స్టార్ ఆటగాళ్లు ఐపీఎల్‌తో బిజీగా ఉన్నారు. మాజీ సారథి ప్యాట్ కమిన్స్ , ఓపెనర్




ట్రావిస్ హెడ్, ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, పేసర్ మిచెల్ స్టార్క్, కామెరూన్ గ్రీన్లు ప్లే ఆఫ్స్ ముగిశాక వరల్డ్ కప్ విమానం ఎక్కనున్నారు. అమెరికా, వెస్టిండీస్ వేదికగా జూన్ 1న వరల్డ్ కప్ ఆరంభం కానుంది. అంతకంటే ముందు వామప్ మ్యాచుల్లో భాగంగా మే 30న వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది.

# ఆస్ట్రేలియా రిజర్వ్ ప్లేయర్ల లిస్టులో జేక్ ఫ్రేజర్‌కు చోటు

సిడ్నీ: అమెరికాలో జరగనున్న టీ20 వరల్డ్‌కప్ టోర్నీ కోసం ఆస్ట్రేలియా తన జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా 15 మంది ఆటగాళ్లతో పాటు రిజర్వ్ ప్లేయర్ల పేర్లను ప్రకటించారు. అయితే ఐపీఎల్‌లో సంచలనం రేపిన జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్ బ్యాటర్‌ను రిజర్వ్ ప్లేయర్ల జాబితాలో చోటు కల్పించారు. మాట్ షార్ట్ కూడా రిజర్వ్ జాబితాలో ఉన్నాడు. మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్‌కు ఆసీస్ బృందంలో చోటు దక్కలేదు. ఆసీస్ కెప్టెన్సీ బాధ్యతలను మిచెల్ మార్ష్ చేపట్టనున్నాడు. లెగ్ స్పిన్నర్ ఆస్టన్ ఆగర్‌కు వరల్డ్‌కప్ జట్టులో స్థానం కల్పించారు. ఆల్‌రౌండర్ల జాబితాలో మార్కస్ స్టోయినిస్, టిమ్ డేవిడ్, కెమరూన్ గ్రీన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఉన్నారు. ఫ్రేజర్, షార్ట్‌లను తప్పని పరిస్థితుల్లో ఎంపిక చేయాల్సి వస్తోందని ఆస్ట్రేలియా చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపారు. జూన్ 5వ తేదీన ఒమన్‌తో ఆసీస్ తొలి మ్యాచ్ఆ డనున్నది. ఆ తర్వాత ఇంగ్లండ్, నమీబియా, స్కాట్‌లాండ్ జట్లుతో గ్రూపు బి మ్యాచ్‌లు



ఆడుతుంది. ఆసీస్ జట్టు: మిచెల్ మార్ష్, ఆస్టన్ అఘర్, ప్యాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, నాథన్ ఎలిస్, కెమరూన్ గ్రీన్, జోష్ హేజల్‌వుడ్, ట్రావిడ్ హెడ్, జోష్ ఇంగ్లిష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మిచ్చల్ స్టార్క్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ వేడ్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపా రిజర్వ్ లిస్టు: జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్, మాట్ షార్ట్

# అఫ్గనిస్థాన్ కోచ్‌గా విండీస్ వీరుడు.. వరల్డ్ కప్ పరీక్షలో నెగ్గేనా..?

పొట్టి ప్రపంచకప్‌లో సంచలనాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది మెగా టోర్నీకి ముందు వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో ను బౌలింగ్ కన్సల్టెంట్‌గా నియమించింది. బ్రావోను బౌలింగ్ కన్సల్టెంట్‌గా ఎంపిక చేసిన విషయాన్ని మంగళవారం అఫ్గన్ బోర్డు ఎక్స్ వేదికగా వెల్లడించింది. స్లో పిచ్‌లు ఉండే విండీస్ గడ్డపై తమ బౌలింగ్ బృందానికి బ్రావో ఎంతో పనికొస్తాడని అఫ్గన్ బోర్డు గట్టిగా నమ్ముతోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ వెలుగు వెలిగిన బ్రావో పొట్టి ప్రపంచకప్ గెలిచిన విండీస్ జట్టులో సభ్యుడు కూడా. టీ20ల్లో అత్యధిక వికెట్లతో చరిత్ర సృష్టించిన ఈ రైట్ ఆర్మ్ మీడియం పేసర్‌కు ఐపీఎల్‌లో కోచ్‌గా సేవలిందించిన అనుభవం ఉంది. మాజీ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ యూనిట్‌కు కోచ్‌గా ఉన్న ఈ మాజీ క్రికెటరల్ త్వరలోనే అఫ్గనిస్థాన్ జట్టుతో కలువనున్నాడు. ఇప్పటికే కాబూలీ బృందం విండీస్ చేరుకుంది. అక్కడి సెయింట్ కిట్స్ అండ్ నెవిస్‌లో కోచింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో 10 రోజులు శిక్షణ శిబిరంలో పాల్గొనుంది. అఫ్ఘనిస్థాన్ బౌలింగ్ అసిస్టెంట్‌గా ఎంపికైన బ్రావో వరల్డ్ కప్ పరీక్షలో నెగ్గుతాడా?




లేదా? అనేది మరో నెల రోజుల్లో తేలిపోనుంది..

ఐపీఎల్‌లోనూ మ్యాజిక్

వెస్టిండీస్ తరఫున బ్రావో 295 మ్యాచులు ఆడి 6,423 రన్స్ కొట్టాడు. బంతితోనూ సత్తా చాటి 363 వికెట్లు పడగొట్టాడు. ఇక టీ20ల్లో అయితే బ్రావోకు తిరుగేలేదు. స్టార్ ఆల్‌రౌండర్‌గా ప్రశంసలు అందుకున్న అతడు 625 వికెట్లతో రికార్డు నెలకొల్పాడు. అంతేకాదు ఐపీఎల్‌లోనూ తన మ్యాజిక్ చూపించిన బ్రావో.. అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు.

# ఈ సీజన్ నిరుత్సాహపరిచింది: నీతా అంబానీ

ముంబై: ఈ యేటి ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ చాలా దారుణంగా పర్ఫార్మ్ చేసింది. 14 మ్యాచుల్లో ఆ జట్టు నాలుగు మ్యాచుల్లో నెగ్గి 8 పాయింట్లతో పట్టికలో పదో స్థానంలో నిలిచింది. ఈసారి ముంబై జట్టుకు హార్థిక్ పాండ్యా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో ఆ జట్టు ముందు నుంచి సరైన ఆటను ప్రదర్శించలేదు. పాండ్యాకు కెప్టెన్సీ అప్పగించడం కూడా వివాదాస్పదమైంది. ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించకపోవడంతో .. ఆ జట్టు ఓనర్ నీతా అంబానీ.. ముంబై ప్లేయర్లకు సెండాఫ్ ఇచ్చింది. ప్రస్తుత సీజన్ చాలా నిరుత్సాహకరంగా ముగిసినట్లు నీతా అంబానీ పేర్కొన్నారు. అయితే ఎందుకు అలా వెనుకబడిపోయామన్న దానిపై సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ముంబై ఇండియన్స్‌కు చెందిన సోషల్ మీడియా అకౌంట్‌లో వీడియోను షేర్ చేశారు. ముంబై ఇండియన్స్ ప్లేయర్లతో నీతా మాట్లాడారు. ఒక




ఓనర్‌గా మాత్రమే కాకుండా, ఓ అభిమానిగా కూడా తాను మాట్లాడుతున్నట్లు చెప్పారు. నిజానికి ఈ సీజన్ మనందర్నీ నిరుత్సాహరించిందన్నారు. మనం అనుకున్నట్లు పరిస్థితులు వెళ్లలేదన్నారు. అయినా కానీ తాను ముంబై ఇండియన్స్ జట్టుకు అతి పెద్ద అభిమానిని అని పేర్కొన్నారు. ఓనర్‌గా మాత్రమే కాకుండా, ముంబై ఇండియన్స్ జెర్సీని వేసుకోవడం గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సీజన్‌లో జరిగిన దాని గురించి సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపికైన ఆ జట్టు ఆటగాళ్లు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రాలకు ఆమె గుడ్‌లక్ చెప్పారు. ఇండియన్లు అందరూ మీకోసం ఎదురుచూస్తున్నారని, మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జూన్ ఒకటో తేదీన వార్మప్‌లో బంగ్లాదేశ్‌తో, ఆ తర్వాత తొలి మ్యాచ్ ఐర్లాండ్‌తో జూన్ 5వ తేదీన ఇండియా ఆడనున్నది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**